Follow: @ANNTELUGU
28-11-2024
ANN తెలుగు
# మహా పత్రిక
గురువారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 314 పేజీలు-09 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM



## ప్రియాంకకు మిఠాయిలు తినిపించిన రాహుల్


*ధ్రువీకరణ పత్రం అందజేత*

వయనాడ్ ఎంపీగా గెలిచిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీకి ధృవీకరణ పత్రాన్ని నేతలు అందించారు. ఈ సందర్భంగా సోదరుడు రాహుల్‌గాంధీ ఆమెకు స్వీట్ తినిపించి, నోరు తీపి చేశారు.

మాట

## దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది

- బీజేపీపై ప్రజల ఆదరణ తగ్గుతోంది: భట్టి విక్రమార్క
- కాంగ్రెస్ మంత్రులంతా పనిమంతులే
- హైదరాబాద్‌లో త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు



02

బాట

## బీఆర్ఎస్ గురుకుల బాట

- నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



02

టాటా

## సీఎం రేసు నుండి షిండే ఔట్

- మోడీ, అమిత్ షా ఫోన్
- సీఎం రేసు నుంచి వెనక్కి తగ్గిన షిండే!
- మహారాష్ట్రకు 4వ కృష్ణుడు



03

# తలసాని ఇథనాల్ రచ్చ..రచ్చ

## దిలావర్ పూర్ ఫ్యాక్టరీకి మార్చి 2022లో అనుమతులు

### కేటీఆర్ నిర్ణయం.. కాంగ్రెస్ సర్కారు పై దుమారం

- మాజీ మంత్రి తలసాని తనయుడు సాయి కిరణ్, అల్లుడు పుట్టా మహేష్ లదే ఫ్యాక్టరీ
- నాడు అనుమతి.. నేడు రచ్చ.. రోడ్డెక్కిన ఐదుగ్రామాలు..
- రైతుల ఆందోళనపై ఆరా తీసిన ప్రభుత్వం
- ఫ్యాక్టరీలో ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశించిన ప్రభుత్వం
- ముఖ్యమంత్రి ఆదేశంతో నిర్మల్‌లో సంబురాలు
- ఇథనాల్ కంపెనీ కేటీఆర్ ప్రాజెక్టు.. అనుమతులు మీరిచ్చి ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టాలని చూస్తారా? – పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్
- ఇథానాల్ ఫ్యాక్టరీ లో తలసాని పాత్ర పై కేటీఆర్ సమాధానం చెప్పాలి– మంత్రి సీతక్క డిమాండ్
- నిర్మల్ జిల్లా ప్రజలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి
- ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపేశాం.. అసత్యప్రచారం చేస్తే చర్యలు– నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష
- ప్రభుత్వ ప్రకటనతో దిలావర్ పూర్ ప్రజల సంబురాలు.. ధర్నా విరమణ
- నాకు సంబంధం లేదు :తలసాని




“నిర్మల్ జిల్లాలో.. గత ప్రభుత్వం అనుమతులిచ్చిన ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుచేయాలంటూ దిలావర్ పూర్ , గుండంపల్లితో పాటు ఐదుగ్రామాల ప్రజలు చేపట్టిన మహాధర్నా ఫలించింది. గత ఏడాది మార్చి 2022లో అప్పటి మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తనయుడు సాయికిరణ్, అల్లుడు పుట్ట మహేష్ ల భాగస్వామ్యంలో ఉన్న కంపెనీకి బిఆర్ఎస్ ప్రభుత్వమే మంజూరీఇవ్వగా, నాటినుండీ దీనిపై రచ్చ జరుగుతూనే ఉంది. తాజాగా స్థానిక ప్రజలు రాజకీయాలకు అతీతంగా చేసిన పోరాటాన్ని బిఆర్ఎస్ సోషల్ మీడియా హైజాక్ చేసి.. ప్రస్తుత ప్రభుత్వమే అనుమతిచ్చినట్లుగా అటు లగచర్ల, ఇటు దిలావర్ పూర్ అంటూ కథనాలు వండివారుస్తుండడంతో పాటు బిఆర్ఎస్ ముఖ్యనేతలు వరుస ప్రకటనలు చేస్తుండడంతో ఒక్కసారి ప్రభుత్వం అలర్ట్ అయింది.

-నిర్మల్, హైదరాబాద్, మహా

వివరాలు 2లో



### కేటీఆర్‌కి సిగ్గు ఉండాలి..

ఈ అనుమతులు ఇచ్చింది ఎవరు


మండిపడ్డ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

02


### అనుమతులు ఇచ్చి అబద్ధాలు ఆడుతున్న కేటీఆర్ ముక్కు నేలకు రాయాలి

బీజేపీ, బిఆర్ఎస్ నేతలకు దమ్ముందా?

ఇథానాల్ ఫ్యాక్టరీకి పర్మిషన్ వారు ఇవ్వలేదని చెప్పగలరా?: మంత్రి సీతక్క ఫైర్



02



## బంగ్లాదేశ్ సంచలన నిర్ణయం

### త్వరలో ఇస్కాన్ బ్యాన్

మహా- బంగ్లాదేశ్‌లో ఇస్కాన్ సంస్థను నిషేధించాలంటూ ఆ దేశ హైకోర్టు (సుప్రీంకోర్టు)లో ఇటీవల పిటిషన్ దాఖలైంది. ఇస్కాన్ ఒక రాడికల్ గ్రూప్ అని, దేశానికి ఇది ప్రమాదకరమని పిటిషనర్ తెలిపారు. అయితే దీనిపై కోర్టులో బుధవారం విచారణ జరిగింది. గత కొంతకాలంగా దేశంలో ఇస్కాన్ వల్ల జరుగుతున్న అల్లర్లను పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. చిన్మోయ్ కృష్ణ దాస్ బెయిల్ నిరాకరణ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మరణించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే ఇస్కాన్ గురించి అటార్నీ జనరల్ అసదుజ్జమన్‌ను కోర్టు ఆరా తీసింది.

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 77,510 |
| 22 క్యారెట్ | 71,050 |
| సిల్వర్ (కేజీ) | 89,500 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 80,234.08 |
| నిఫ్టీ ↗ | 24,274.90 |

### ఈరోజు చికెన్ ధరలు

1 కేజీ రిటైల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 190 | 230 | 250 |

హోల్ సేల్ ధర ₹

| చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|
| 170 | 210 | 220 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.90 | 177 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.90 | 177 |
| రిటైల్ గుడ్డు ధర | 6.25 | 187.62 |

## కొత్త మండలాలపై హర్షం

### ముఖ్యమంత్రి చిత్రపటాలకు పాలాభిషేకాలు



**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా 16 నూతన మండలాలను ఏర్పాటుచేస్తూ ఉత్తర్వులు జారీచేయగా, ఆయా జిల్లాల్లో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకాలు చూస్తూ స్థానిక ప్రజలు, కాంగ్రెస్ నాయకులు సంబురాలు చేశారు.

మిగతా 2లో

## ఇది కదా ప్రజాపాలన అంటే !

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల మాట విన్నది. ప్రజల ఆవేదన సబబని భావించింది. నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాభీష్టానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. కెసీఆర్ అధికారంలో ఉంటే ఇలాంటి నిరసనలు జరిగేవా? ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేసే వారు కాదా?అని పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల గోడు వినబడింది.కనుక గత ప్రభుత్వ నిర్ణయాలను పునః సమీక్షిస్తున్నది. గత ప్రభుత్వం ఇచ్చిన ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతిపై పునరాలోచన చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

సీనియర్ జర్నలిస్ట్ ఎస్కె జకీర్ విశ్లేషణ 4లో



## తెలంగాణలో.. వేగంగా విస్తరిస్తున్నాం

### తెలుగులో ప్రధాని మోడీ ట్వీట్

ఎంపీ, ఎమ్మెల్యేలతో మంచి భేటీ జరిగిందని వ్యాఖ్య

**హైదరాబాద్, మహా:** తెలంగాణ బీజేపీ నేతలు బుధవారం ప్రధాని మోడీని ఢిల్లీని కలిశారు. ఈ భేటీపై మోడీ తెలుగులో ట్వీట్ చేశారు. తెలంగాణ బీజేపీ శాసనసభ్యులతో, ఎంపీలతో చాలా మంచి సమావేశం జరిగిందన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఉనికి వేగంగా విస్తరిస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్‌తో విసిగిపోయారన్నారు. అంతేకాక బీఆర్ఎస్ దుష్టపాలన వల్ల కలిగిన భయంకరమైన జ్ఞాపకాలతో ఉన్నారు.

మిగతా 2లో

శంషాబాద్‌లోని జిఎంఆర్ అరేనా కళ్యాణమండపంలో సీఎం రేవంత్ సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి సీతక్క, కాంగ్రెస్ నేతలు



## కల్లు కాదు.. కాలకూట విషం

వివరాలు 3లో

# తలసాని ఇథనాల్ రచ్చ.. రచ్చ



**మహా, నిర్మల్, హైదరాబాద్:** నిర్మల్ జిల్లాలో.. గత ప్రభుత్వం అనుమతులిచ్చిన ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దుచేయాలంటూ దిలావర్ పూర్ , గుండంపల్లితో పాటు ఐదుగ్రామాల ప్రజలు చేపట్టిన మహాధర్నా ఫలించింది. గత ఏడాది మార్చి 2022లో అప్పటి మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తనయుడు సాయికిరణ్, అల్లుడు పుట్ట మహేష్‌ల భాగస్వామ్యంలో ఉన్న కంపెనీకి బిఆర్ఎస్ ప్రభుత్వమే మంజూరీఇవ్వగా, నాటినుండీ దీనిపై రచ్చ జరుగుతూనే ఉంది. తాజాగా స్థానిక ప్రజలు రాజకీయాలకు అతీతంగా చేసిన పోరాటాన్ని బిఆర్ఎస్ సోషల్ మీడియా హైజాక్ చేసి.. ప్రస్తుత ప్రభుత్వమే అనుమతిచ్చినట్లుగా అటు లగచర్ల, ఇటు దిలావర్ పూర్ అంటూ కథనాలు వండివారుస్తుండడంతో పాటు బిఆర్ఎస్ ముఖ్యనేతలు వరుస ప్రకటనలు చేస్తుండడంతో ఒక్కసారి ప్రభుత్వం అలర్ట్ అయింది.

## ప్రభుత్వ నిర్ణయంతో హర్షం

రెండు రోజులుగా స్థానికుల ఆందోళనలతో అట్టుడికిన నిర్మల్‌లో ప్రస్తుతం ప్రశాంత వాతావరణం నెలకొంది. మహాధర్నాతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జనం ఒక్కసారిగా టపాసులు కాల్చి మరీ సంబురాలు చేసుకున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌గుండంపల్లి గ్రామాల మధ్య చేపట్టిన ఇథనాల్ పరిశ్రమ నిర్మాణానికి వ్యతిరేకంగా మంగళవారం నుంచి రెండు గ్రామాల మహిళలు ఆందోళనకు దిగారు. 61వ జాతీయ రహదారిపై బైఠాయించారు. రాజకీయాలతో తమకు సంబంధం లేదని, ఇథనాల్ పరిశ్రమ రద్దు కావడమే తమ ఎజెండా అంటూ మహాధర్నా చేపట్టారు. ఎన్నికలకు ముందు ఇథనాల్ పరిశ్రమ రద్దుకు కృషి చేస్తామని చెప్పిన ముగ్గురు నాయకులు ఇప్పుడు కనిపించకుండా పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోళనకారులతో అధికారులు చర్చలు జరిపినా సఫలం కాలేదు. దీంతో విషయాన్ని ప్రభుత్వానికి అధికారులు నివేదించారు. ప్రస్తుతానికి ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో మహాధర్నాను విరమిస్తున్నట్లు ఆందోళనకారులు ప్రకటించారు. తాత్కాలికంగా ఆందోళన విరమిస్తున్నట్టు ఇథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేక కమిటీ నేతలు ప్రకటించారు. కలెక్టరేట్ లో జేఏసీ నేతలతో సమావేశమైన కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపి వేయాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. కలెక్టర్ హామీకి నాయకులు సంతృప్తి వ్యక్తం చేస్తూ.. ఉద్యమాన్ని తాత్కా లికంగా నిలిపి వేస్తున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వానికి, అధికారులకు అన్ని విధాలా సహకరిస్తామని, పరిశ్రమను ఇక్కడి నుంచి శాశ్వతంగా తరలించాలని ఉద్యమ నేతలు కోరారు.

## ప్రభుత్వ ప్రకటనతో సంబురాలు..

ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండల కేంద్రంలో ఇథనాల్ పోరాట కమిటీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. కలెక్టర్, ఎస్పీలతో చర్చలు సఫలం కావడంతో టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హామీతో మహాధర్నాను స్థానికులు విరమించారు. స్థానిక ప్రజల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకుందని, భవిష్యత్తులో కూడా స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగించే, కాలుష్య పరిశ్రమలు ఈ ప్రాంతానికి రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఇథనాల్ పరిశ్రమ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు తెలిపారు.

## ఫ్యాక్టరీ నిర్మాణ పనులు నిలిపేసాం- కలెక్టర్

దిలావార్ పూర్ మండలంలోని ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలెవరు అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. అసత్య వార్తలు, పుకార్లు ప్రచారం చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ గత రెండు రోజులుగా దిలావర్ పూర్ మండలకేంద్రంలోని ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకోలతో రైతులు ప్రజలు రహదారి దిగ్బంధనం చేయడంతో పరిస్థితి అట్టుడికింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రకటన విడుదల చేసారు.

## ఆర్డీవో దిగ్బంధంతో పరిస్థితి సీరియస్

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిరసనకారులతో మాట్లాడేందుకు దిలావర్‌పూర్‌కు వచ్చిన ఆర్డీవో రత్న కళ్యాణిపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ 10మంది గ్రామస్థులను చర్చలకు రమ్మంటున్నారని ఆర్డీవో చెప్పారు. తాము న్న దగ్గరకే కలెక్టర్ రావాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. ఆర్డీవో తిరిగి వెళ్లే క్రమంలో కారులో ఎక్కేందుకు ప్రయత్నించగా మహిళలు అడ్డుకున్నారు. కలెక్టర్ వచ్చే వరకు వెళ్లనిచ్చేది లేదని స్పష్టం చేశారు. దీంతో ఆర్డీవో రాత్రి వరకు కారులోనే ఉండాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆర్డీవో రత్నకళ్యాణి ఆరోగ్యం క్షీణించడంతో రాత్రి 9 గంటలకు వైద్యులు వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించారు. రాత్రి 10 గంటల వరకు నిరసనకారుల నిర్బంధంలో ఉన్న ఆర్డీవో రత్న కళ్యాణిని విడిపించేందుకు నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాలతో పోలీసులు వలయంగా ఏర్పడి తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆందోళనకారులు ఆర్డీవో కారును ధ్వంసం చేశారు. పోలీసులు అతి కష్టం మీద ఆర్డీవోను పోలీసు వాహనంలో నిర్మల్‌కు తరలించారు. మహిళల ఆందోళన నేపథ్యంలో దిలావర్‌పూర్‌ను పోలీసులు అష్ట దిగ్బంధం చేశారు. చుట్టూ రోడ్లు మూసివేసి, తనిఖీలు చేపట్టారు. పరిశ్రమ నిర్మాణం వైపు ఎవరినీ వెళ్లనీయకుండా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక బలగాలను రప్పించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఉదయం నుంచి దిలావర్‌పూర్‌లోనే ఉంటూ పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు.. ఎస్పీతోనూ వాగ్వాదానికి దిగారు. దీంతో వారికి ఎస్పీ సర్దిచెప్పారు. చివరకు ప్రభుత్వం ఇథనాల్ పరిశ్రమ పనులను నిలిపివేయాలని ఆదేశించడంతో ఆందోళనకారులు శాంతించారు.

## తెలంగాణలో.. వేగంగా విస్తరిస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఎంతో ఆశతో బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భాజపా తన స్వరాన్ని గట్టిగా వినిపిస్తూనే ఉంటుందన్నారు. బీజేపీ కార్యకర్తలు తమ అభివృద్ధి ఎజెండాను వివరిస్తూనే ఉంటారన్నారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్ తో పాటు ఎంపీలు డికె అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డి, ధర్మపురి అర్వింద్, రఘునందన్ రావు నగేష్‌తో పాటు రాజాసింగ్ సహా ఏడుగురు ఎమ్మెల్యేలు హాజరయ్యారు. ఈ సమావేశంలో వస్తున్నాం.. తెలంగాణలో అంటూ మోడీ సంకేతాలివ్వడం, తెలంగాణలో మీ పని మీరు చేయండి.. మా సహకారం మేం అందిస్తాం అంటూ నేతలను ప్రధాని ఉత్సాహపరిచారు.

## మీరు జైలుకు వెళ్లక తప్పదు

### ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు

**ఏపీ:** సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ అరెస్ట్ పై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు స్పందించారు. విజయ్ పాల్ అరెస్ట్‌ను ఆయన స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కస్టడీలో తనను హింసించిన వారంతా జైలుకు వెళ్లక తప్పదన్నారు. ఇటు సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలన్నారు. ఇదిలా ఉంటే.. రఘురామకృష్ణరాజును కస్టడీలో వేధించిన కేసులో విజయ్ పాల్ ను పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## అనుమతులు ఇచ్చి అబద్ధాలు ఆడుతున్న ..కేటీఆర్ ముక్కు నేలకు రాయాలి

### బీజేపీ, బిఆర్ఎస్ నేతలకు దమ్ముందా?

ఇథానాల్ ఫ్యాక్టరీ కి పర్మిషన్ వారు ఇవ్వలేదని చెప్పగలరా?: మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, మహా:** ఇథనాల్ ఫ్యాక్టరీ లో తలసాని పాత్ర పై కేటీఆర్ సమాధానం చెప్పాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖా మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. నిర్మల్ ప్రజలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని, అప్పుడు అన్ని అనుమతులు ఇచ్చి ఇప్పుడు అబద్ధాలు ఆడుతున్న కేటీఆర్ ముక్కు నేలకు రాయాలన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ ఇథనాల్ ఫ్యాక్టరీ అంశంపై పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క..బుధవారం సచివాలయం లోని తన ఛాంబర్ లో విప్ ఆది శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్, ఆసిఫాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి శ్యాం నాయక్ తో కలిసి మీడియా తో మాట్లాడారు.

**అబద్దాల పునాదులపై..**

అబద్దాల పునాదులతో అధికారంలోకి రావాలని బిఆర్ఎస్ ప్రయత్నం చేస్తుందని, దిలావార్ పూర్ ,గుండంపల్లి మధ్య లో ఇథానాల్ ఫ్యాక్టరీ కుట్ర జరిగింది బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాం లోనేనని సీతక్క ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం వచ్చాక మేము ఎటువంటి పక్రియ చేపట్టలేదని, ప్రభుత్వం పై కుట్ర చేస్తున్నారన్నారు. . దొంగ నాటకాలు , రెచ్చగొట్టడం బిఆర్ఎస్ కు అలవాటు అయింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ఫ్యాక్టరీ లు వస్తే గొప్ప గా చెప్పుకున్నారు కదా.. ఇథనాల్ ఫ్యాక్టరీ కి బిఆర్ఎస్, బీజేపీ లు అనుమతులు ఇచ్చింది వాస్తవం కాదా.. ఇథనాల్ ఫ్యాక్టరీ లో డైరెక్టర్ లుగా బిఆర్ఎస్ నేతలు అయిన తలసాని సాయికిరణ్ ,మరో వ్యక్తి ఉన్నారు. ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడేందుకు వెళ్ళిన ఆర్డీవో పై బిఆర్ఎస్, బీజేపీ కి చెందిన వ్యక్తులు దాడులు చేశారు. సోషల్ మీడియాలో ఇష్టారీతిలో విషం వెదజల్లుతున్నారు.. తలసాని సాయి కిరణ్ ఎవరో బిఆర్ఎస్ చెప్పాలి.. ఇథానాల్ ఫ్యాక్టరీ కి భూములు ఇచ్చిన వారి లో బీజేపీ నేత ఉన్నారు. ఉచిత బస్సు సౌకర్యం ఇస్తే బిఆర్ఎస్ విమర్శలు , ఉద్యోగాలు ఇస్తామంటే బీఆర్ఎస్ ఆందోళన లు.. ఇంత దారుణమా. సిరిసిల్ల కలెక్టర్ పై కేటీఆర్ దొర చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం.. మల్లన్న సాగర్ ,కొండపోచమ్మ భూ నిర్వాసితులకు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన న్యాయం ఏంటి. కిరాయి మనుషులతో సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారు, కేసులు పెడితే తప్పా? అంటూ సీతక్క ఫైర్ అయ్యారు.

## నకిలీ బంగారు గాజులు పెట్టి.. గోల్డ్ ఫైనాన్స్ సంస్థలకే టోపీ

విషయం తెలిసినా.. కస్టమర్లకు అంటగట్టిన ఫైనాన్స్ సంస్థల మేనేజర్లు

లక్షల్లో నష్టపోతున్న సామాన్యులు

ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మేనేజర్ మోసం.. వినియోగదారులకు 13లక్షల నష్టం

పోలీసు విచారణలో.. అనేక కీలక అంశాలు.. భద్రాద్రి జిల్లాలో బంగారం దందా



**మణుగూరు, మహా:** మీ గోల్డ్ తాకట్టుపెట్టుకుంటాం.. మీ ఆర్థిక అవసరాలు తీరుస్తాం అంటూ ప్రచారం చేసుకునే గోల్డ్ ఫైనాన్స్ సంస్థలనే బురిడీ కొట్టించారు ఇద్దరు ఘరానా కేటుగాళ్ళు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్ స్టేషన్లో ఇండల్ మనీ మణుగూరు బ్రాంచ్ వారు తమ బ్రాంచ్లో వంశీకృష్ణ మరియు పూజారి శ్రీను అనే ఇద్దరు వ్యక్తులు నకిలీ బంగారు గాజులు పెట్టి లోన్లు తీసుకున్నారని ఫిర్యాదు చేయగా దీనిపై మణుగూరు పోలీసుల దర్యాప్తులో అనేక షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. మణుగూరులో ఇద్దరు వ్యక్తులు మరికొంతమంది వారి స్నేహితుల ద్వారా ప్రవేటు బ్యాంకుల్లో , గోల్డ్ ఫైనాన్స్ సంస్థల్లో చాలా చోట్ల ఇదేవిధంగా నకిలీ బంగారపు గాజులు . ఇతర బంగారు ఆభరణాలు పెట్టి లోన్లు తీసుకున్నారు. అయితే ఈ విషయాన్ని స్థానికంగా ఉన్న కొందరు గోల్డ్ ఫైనాన్స్ సంస్థల మేనేజర్లు దాచిపెట్టి వారు కూడా ఆ నకిలీ బంగారపు గాజులను, నకిలీ బంగారపు ఆభరణాలను ఆన్ లైన్ లో పెట్టి అమాయకపు కస్టమర్లకు విక్రయిస్తున్నారు. ఇందులో భాగంగా మణుగూరు లో ఉన్న ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అనే ఫైనాన్స్ సంస్థ ఇటీవల గోల్డ్ ఆక్షన్ లో ఈ నకిలీ బంగారపు ఆభరణాలను అమాయకపు కస్టమర్లకు 13 లక్షల రూపాయలకు అమ్మినట్టుగా తేలింది. మణుగూరు పరిసర ప్రాంతంలో ఉన్న అన్ని రకాల ప్రైవేటు మరియు గవర్నమెంట్ సంబంధిత బ్యాంకులు ఫైనాన్స్ సంస్థలకు ఈ సందర్భంగా పోలీసులు విజ్ఞప్తిచేశారు. మీ వద్ద పూజారి శ్రీనివాస్ , వంశి అన్న వ్యక్తులు మీ సంస్థలలో నకిలీ బంగారు గాజులు ,ఆభరణాలు లోన్ పెట్టినట్లయితే ఆ ఆభరణాలు చెక్ చేసి వాటికి సంబంధించిన సమాచారం తెలపాలని కోరారు.



## కేటీఆర్‌కి సిగ్గు ఉండాలి..

### ఈ అనుమతులు ఇచ్చింది ఎవరు

### మండిపడ్డ టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మహా:** నిర్మల్ ఇథనాల్ ఫ్యాక్టరీ మాజీమంత్రి తలసాని కుటుంబసభ్యులది. అనుమతిచ్చింది కేసీఆర్..కేటీఆర్. ఇందులో కాంగ్రెస్ కు ఏం సంబంధం? కేటీఆర్ కు సిగ్గుండాలి. ఈ అనుమతులు ఇచ్చింది ఎవరు? అంటూ పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు. ఇథనల్ కంపెనికి అనుమతులు ఇచ్చింది మీ ప్రభుత్వం.. ఇప్పుడు అక్కడికి వెళ్లి ఆందోళన చేస్తున్నారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారు. రాష్ట్రంలో రైతులను ముంచింది మీరే అంటూ ఆగ్రహించారు. బుధవారం గాంధీభవన్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక కార్యక్రమాలు చేయడమే కాకుండా, రైతులు వ్యతిరేకించే ప్రాజెక్టులు చేపట్టి ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారన్నారు. నిర్మల్ జిల్లా దిలవర్ పూర్ ఇథనాల్ కంపనీ కి అనుమతి 7 జులై 2023 లో టీఆర్ఎస్ హాయంలో వచ్చిందని, మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయి కిరణ్ యాదవ్ డైరెక్టర్ గా ఉన్న కంపెనీ కి కేసిఆర్ అనుమతి ఇచ్చాడన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ డిపార్ట్ మెంట్ పర్మిషన్ ఇచ్చిందని, 18.351 టిఎంసిల నీళ్ళు వాడుకోవడానికి పర్మిషన్ ఇచ్చారని, ఇపుడు ఏ ముఖం పెట్టుకొని రైతులను రెచ్చగొడుతున్నారన్నారు. ఎట్లా అనుమతులు ఇచ్చారు అని దిలవర్ పూర్ రైతులు బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించాలన్నారు. రైతు వ్యతిరేకి ప్రభుత్వం బీజేపీ కి ఓటు వేసింది మీరు కాదా.. మహేశ్వర్ రెడ్డి అక్కడ ఏం చేస్తున్నాడని ధ్వజమెత్తారు. కంపెనీ పెట్టింది టీఆర్ఎస్ నాయకుడు.. పర్మిషన్ ఇచ్చింది కేటీఆర్,కేసిఆర్ లు. కాంగ్రెస్ కి ఏం సంబంధం. ఇలాంటి దగుల్బాజీ పనులు టీఆర్ఎస్ నేతలు మానుకోవాలని, రైతులను రెచ్చగొట్టి.. ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారన్నారు. ఇథనల్ కంపనీ విషయంలో పూర్వ పరాలు పరిశీలించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# ఇథనాల్ ఫ్యాక్టరీపై దిగొచ్చిన సర్కార్

## పనులను ఆపేయాలని కలెక్టర్ ఆదేశం

స్థానికుల వ్యతిరేకతపై ప్రభుత్వానికి నివేదిక పంపిన కలెక్టర్

ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయంపై పునరాలోచనలో ప్రభుత్వం

నిరసనలను విరమించిన స్థానికులు



**హైదరాబాద్, మహా :** ఆదిలాబాద్ జిల్లాలోని దిలావర్ పూర్ మండలంలో ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో ప్రభుత్వం వెనక్కు తగ్గింది. ఫ్యాక్టరీని ఏర్పాటు చేయొద్దంటూ అక్కడి స్థానికులు గత 130 రోజులుగా నిరసన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారం రాత్రి ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకోవటం, పోలీసులపై దాడులకు దిగడం, ఆర్డీవోను గంటల తరబడి కారులోనే నిర్భంధించడం, ఆర్డీవో కారును దగ్ధం చేసేందుకు ప్రయత్నించడం తదితర పరిణామాల నేపథ్యంలో దిలావర్పూర్ పరిసర ప్రాంతాలలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగింది. మరో లగచర్ల ఘటనను తలపించేలా దిలావర్ పూర్ ఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం ఉపశమన చర్యలకు సన్నద్ధమైంది. దీంతో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దిలావర్ పూర్ ప్రాంత ప్రజలతో చర్చించేందుకు ప్రభుత్వం కలెక్టర్‌ను రంగంలోకి దింపింది. దీంతో దిలావర్ పూర్ ప్రజలతో కలెక్టర్ చర్చలు జరిపారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన చర్చలలో అక్కడి ప్రజలు ఇథనాల్ పరిశ్రమను ఎట్టి పరిస్థితిలో అనుమతించేది లేదని తెగించి చెప్పారు. దీంతో కలెక్టర్ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఇదే వ్యవహారంపై ప్రభుత్వంతో చర్చించేందుకు కలెక్టర్ చర్యలు తీసుకున్నారు. స్థానికులతో ఛర్చల అనంతరం కలెక్టర్ పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో తాత్కాలికంగా పనులను వేసేందుకు ప్రభుక్వం ముందుకు వచ్చింది. వాస్తవానికి దిలావర్ పూర్ లో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్థానికుల నుంచి వస్తున్న తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో పరిశ్రమ ఏర్పాటుపై పున: పరిశీలన జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. కలెక్టర్ నిర్ణయంతో స్థానికులు ఆందోళనను విరమించారు. అనంతరం పోలీసులు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. తాజాగా, పరిశ్రమ నిలుపుదలకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దిలావర్ పూర్ ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళనలు నిర్వహించారు. సుమారు 130 రోజులుగా రకరకాల పద్దతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవటంతో.. ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మంగళవారం రాస్తా రోకో నిర్వహించి, రోడ్డుపైనే వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక గ్రామాల ప్రజలంతా కలిసి రహదారిపై మూకుమ్మడి ధర్నా నిర్వహించటంతో భారీ ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో ఆందోళనకారుల వద్దకు వెళ్లి బుజ్జగించేందుకు ఆర్డీవో ప్రయత్నించగా ఆమె కారును మహిళలు అడ్డుకున్నారు. ఆర్డీవోను దాదాపు 6 గంటల పాటు కారులోనే నిర్బంధించటంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిశ్రమను ఏర్పాటు చేస్తే పురుగుల మంది తాగి ఆత్మహత్య చేసుకుంచామంటూ కొంత మంది రైతులు పురుగుల మందు డబ్బాలను పట్టుకుని ఆర్డీవో ముందు నిరసనకు దిగారు. పోలీసులు రంగంలోకి దిగి ఆందోళనకారులను చెదరగొట్టి ఆర్డీవోను రెస్క్యూ చేశారు. అనంతరం.. ఆర్డీవో కారును ఎత్తిపడేసేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నేరుగా కలెక్టరే రంగంలోకి దిగి సమస్యను కొలిక్కి తీసుకొచ్చారు.

## కొత్త మండలాలపై హర్షం

### సీఎం చిత్రపటాలకు పాలాభిషేకాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆదిలాబాద్ జిల్లాలో సాత్నాల, భోరజ్, సోనాల మండలాలు ఏర్పడగా, ఒక్క ఆదిలాబాద్ నియోకవర్గంలోనే రెండు కొత్త మండలాలు రావడంతో కంది శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో స్థానికులు సంతోషాన్ని పంచుకున్నారు. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. సోనాల మండలంపై బోథ్ లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో కొత్త మండలాలు ఎక్కువగా ఏర్పడగా, స్థానికంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. భద్రాచలం వాసుల సుదీర్ఘకల భద్రాచలం మండలం ఏర్పాటుకావడంతో ముఖ్యమంత్రికి, ఖమ్మం జిల్లా మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



## మీ తీరు మాకు మచ్చ వచ్చేలా ఉంది

### కూటమి నేతలపై చంద్రబాబు సీరియస్ ఒక్కొక్కరికి వార్నింగ్

**మహా, ఏపీ:** వైఎస్ఆర్ జిల్లాకు చెందిన కూటమి నేతలపై ఏపీ సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని సమాచారం. థర్మల్ పవర్ ప్లాంట్ విషయమై టీడీపీ మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే ఆది నారాయణరెడ్డి తీరు పట్ల సీఎం అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించి అధికారులతో మాట్లాడి వివరాలు తెప్పించుకున్న తరువాత వారిపై చంద్రబాబు అసహనం వ్యక్తం చేశారని, ఆ విధంగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా ఉందని, శాంతి భద్రతల సమస్య సృష్టించేలా ఉందంటూ హెచ్చరించారని సమాచారం.

## బీఆర్ఎస్ గురుకుల బాట

### నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మహా:** నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు పరిశీలిస్తారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మృతి చెందారని, ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## దేశంలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోంది

### బీజేపీపై ప్రజల ఆదరణ తగ్గుతోంది: భట్టి విక్రమార్క

కాంగ్రెస్ మంత్రులంతా పనిమంతులే

హైదరాబాద్ లో త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు


**హైదరాబాద్, మహా:** ఇటీవల దేశంలో జరిగిన ఎన్నికలు, వచ్చిన ఫలితాలను ఆధారంగా చూస్తే బీజేపీకి ప్రజల్లో ఆదరణ క్రమంగా తగ్గి కాంగ్రెస్‌కు పెరుగుతున్నట్లు స్పష్టం అవుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. గాంధీభవన్‌లో బుధవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన ఆయన, రాజకీయ అంశాలతోపాటు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధికి చెందిన అంశాలు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు తదితర వాటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు ఎక్కువగా గెలిచారని తెలిపారు. మధ్యప్రదేశ్లో బీజేపీ మంత్రిని కాంగ్రెస్ అభ్యర్థి ఓడించారని గుర్తు చేసిన భట్టి, రైతు భరోసా విధివిధానాలపై కసరత్తు చేస్తున్నట్లు వెల్లడించారు. కేటీఆర్ గత కొన్ని రోజులుగా సీఎంను, ప్రభుత్వాన్ని పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తాము బీఆర్ఎస్ మాదిరి నిర్బంధ పాలన చేయడం లేదని, ప్రజల కోసం తాము ద్వారాలు తెరిచి ఉంచామన్నారు. రాష్ట్రంలో భావ స్వేచ్ఛ, అందరికీ స్వతంత్రాన్ని ఇచ్చే ప్రజా పాలన కొనసాగుతోందన్నారు. పది సంవత్సరాలపాటు మంత్రిగా పనిచేసిన కేటీఆర్కు కనీస సంస్కారం లేకుండా కలెక్టర్ను సన్యాసి అని మాట్లాడడం ఏమిటని ప్రశ్నించారు. అందుకే ఆయన మతి స్థిమితం కోల్పోయినట్లు భావిస్తున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒకటి తర్వాత ఒకటి నెరవేర్చుకుంటూ ముందుకు పోతున్నట్లు పేర్కొన్న భట్టి విక్రమార్క, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించిన ప్రభుత్వం ప్రతి నెల వారికోసం రూ.400 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తున్నట్లు వెల్లడించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తూ వారి పక్షాన ప్రభుత్వం నెలకు రూ. 150 కోట్లు చెల్లిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేస్తామని తెలిపారు. రెండు లక్షల రుణమాఫీ విషయంలో అనుకున్న సమయంలో చేశామన్న ఆయన, ఇంకా కొన్ని వివిధ కారణాల వల్ల మాఫీ కాలేదని, వాటిని కూడా చేస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

### కాంగ్రెస్ మంత్రులంతా పనిమంతులే

ఝార్ఖండ్ ఫలితాలు ప్రజల విజయమన్న భట్టి విక్రమార్క, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం సోరేన్ సమిష్టి కృషి ఫలితమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మంత్రులంతా పనిమంతులేనని, బీఆర్ఎస్ మాదిరిగా గడీలలో లేరని ఎద్దేవా చేశారు. తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రోత్సహించడం లేదని, కొందరు అక్కడ ఉండలేక స్వచ్ఛందంగా ఆ పార్టీని వీడుతున్నారని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలు కేటాయించామని త్వరలోనే పెద్ద ఎత్తున ప్రారంభోత్సవాలు ఉంటాయని భట్టి విక్రమార్క వివరించారు. కాంగ్రెస్ హయాంలో పంచిన 26 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల వివరాలు సేకరిస్తున్నామని, ధరణి వచ్చిన తర్వాత వాటి పరిస్థితి ఏంటో ఆరా తీస్తున్నామని తెలిపారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష పాత్ర నిర్మాణాత్మకంగా ఉండాలని, తమ ప్రభుత్వం అభిమతమని ఆయన స్పష్టం చేశారు.

# తుఫాన్ ఫెంగల్ ఇలా దూసుకొచ్చేస్తోంది

**29న తీరం దాటుతుంది.. ఆ రాష్ట్రాలకు రెడ్ అలర్ట్..!!**



**హైదరాబాద్, మహా :** బంగాళాఖాతంలోని వాయుగుండం తుఫాన్ గా మారింది. బుధవారం సాయంత్రం 5 గంటలకు వాయుగుండం తుఫాన్ గా మారింది. శ్రీలంక తీరం దాటిన తుఫాన్ ఫెంగల్ అత్యంత వేగంగా.. భారతదేశం వైపు దూసుకొస్తుంది. ఈ తుఫాన్ తమిళనాడు రాష్ట్రంలో నవంబర్ శుక్రవారం తీరం దాటనున్నట్లు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రానికి రెడ్ అలర్ట్ జారీ చేయగా ఏపీకి ఎల్లో అలర్ట్ ఇచ్చింది వాతావరణ శాఖ. మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయానికి తుఫాన్ ఫెంగల్ గంటకు 12 కిలోమీటర్ల వేగంతో కదులుతుంది. నాగపట్నంకు 590 కిలో మీటర్ల దూరంలో.. పుదుచ్చేరికి 700 కిలోమీటర్ల దూరంలో చెన్నై సిటీకి 800 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతం అయ్యింది. చెన్నై సిటీకి ఈ తుఫాన్ 800 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో మధ్యలో దిశ మార్చుకునే అవకాశాలు కూడా లేకపోలేదని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైతే ఇది తమిళనాడు వైపు వస్తున్నట్లు ప్రకటించిన అధికారులు హై అలర్ట్ జారీ చేశారు. తుఫాన్ ఫెంగల్ ప్రభావంతో నవంబర్ 30వ తేదీ వరకు తమిళనాడులో భారీ వర్షాలు పడనున్నాయి. ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా జిల్లాలైన నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడనున్నాయి. కొన్ని చోట్ల తేలికపాటి వానలు పడనున్నాయి. రైతులు అందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కోతలు ఉంటే వెంటనే పనులు చేసుకోవాలని, కల్లాల్లోని పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలని సూచిస్తున్నారు వాతావరణ శాఖ అధికారులు. నవంబర్ 29వ తేదీ వరకు ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని మత్స్యకారులు.. సముద్రంలో వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు అధికారులు. తీరం వెంట 50 నుంచి 85 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఫెంగల్ తుఫాన్ ప్రభావం తెలంగాణపై ఉండదని, అక్కడక్కడ కొన్ని చోట్ల మోస్తరు వానలు పడే సూచనలు మాత్రమే ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ స్పష్టం చేసింది.

# కల్లు కాదు.. కాలకూట విషం

## చెట్ల నుంచి వచ్చేది కొంతే

**మత్తు పదార్థాలు కలిపి వేల లీటర్లుగా మార్చి విక్రయం**

**ధనార్జనే ధ్యేయంగా కొందరు వ్యాపారుల దందా**

**మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు**

**రాష్ట్రంలో జోరుగా కల్తీ కల్లు విక్రయాలు**

**పలు జిల్లాల్లో నమోదవుతున్న అల్ప్రాజోలం కేసులు**

**కోట్ల విలువైన సరుకు స్వాధీనం**

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో కల్తీ కల్లు వ్యాపారం జోరుగా సాగుతోంది. చెట్ల నుంచి వచ్చేది కొంతే అయినా ప్రమాదకర రసాయనాలు కలిపి దానిని వేల లీటర్లుగా మార్చి విక్రయిస్తున్నారు. ప్రజలను మత్తులో ముంచేందుకు కల్లులో అల్ప్రాజోలం, డైజోపామ్, క్లోరల్ హైడ్రేడ్ వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను ఉపయోగిస్తున్నారు. గతంలో కల్తీ కల్లు తయారీలో వ్యాపారులు డైజోపామ్, క్లోరోహైడ్రేడ్ లాంటి మత్తు పదార్థా లను వినియోగించేవారు. కానీ వీటి లభ్యత తగ్గడం, ధర ఎక్కువగా ఉండడంతో అల్ట్రాజోలం అనే మత్తుమందును ఉపయోగించి కల్లును తయారు చేస్తునట్లు తెలుస్తున్నది. రాష్ట్రంలో ఈత. తాటి చెట్లు తక్కువ. చెట్ల నుంచి తీసిన కొద్దిపాటి కల్లులో నీళ్లు పోసి, మత్తుమందు కలిపి, తియ్యదనం కోసం షక్రిన్ పౌడర్, పులుపు కోసం ఈస్ట్, నురుగు కోసం కుంకుడుకాయల రసం కలిపి వేల లీటర్ల కల్లును తయారు చేస్తున్నారు. అనంతరం కల్లు దుకాణాలకు తరలించి విక్రయిస్తున్నారు. ఇటీవల కాలంలో అల్ప్రా జోలం పట్టుబడిన సంఘటనలు తరచూ బయటపడటంతో ఎక్సైజ్ అధికారులు ఖల్తీ కల్లు జరుగుతుందన్న అనుమానాలను వ్య.క్తం చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదవగా, భారీ ఎత్తున మత్తు మంచును స్వాధీనం చేసుకు న్నారు. పగలంతా కష్టపడి పనిచేసిన శ్రమజీవి సాయంత్రం పూట అలసట మరిచి సేదతీరడానికి కల్లు తాగితే అది వారి పాలిట కాలకూటంగా మారుతున్నది. కల్లు పేరిట ప్రమాదకర రసాయనాలు కలిపి విక్రయిస్తుండడంతో తాగినవారు దానికి బానిసలుగా మారుతున్నారు.



### మురికి నీళ్లు.. పాకురు పట్టిన ట్యాంకులు


రాష్ట్ర వ్యాప్తంగా వందల సంఖ్య.లో కల్లు దుకాణాలు, డిపోలున్నాయి. కల్లు డిపోల్లో అపరిశుభ్రమైన వాతావరణంలో కల్లును తయారు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. కల్లు తయారీకి శుద్ధిచేసిన నీటిని వినియోగించాల్సి ఉన్నప్పటికీ చాలా చోట్ల వ్యాపారులు బోరు నీటినే వాడుతున్నారు. నెలల తరబడి శుభ్రం చేయని ట్యాంకుల్లో నీటిని నింపి కల్లు తయారీకి కావాల్సిన పదార్థాలను కలుపుతున్నారు. కల్లు తయారు చేసే వారు చేతులకు గౌజులు వేసుకోవాలి. సీసాలను ప్రతీరోజు శుభ్రం చేసిన తర్వాతే కల్లును నింపాలి. కానీ ఇవేవీ తయారీదారులు పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కల్తీ కల్లు వ్యాపారం జోరుగా సాగుతున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం మత్తు నిద్రలో ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతీ నెల వారికి రావాల్సిన మామూళ్లు ఠంచనుగా అందుతుండడంతో మొక్కుబడి చర్యలతోనే సరిపెడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అల్ట్రాజోలం నిల్వలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకుంటున్నా ఎక్సైజ్ పోలీసులు మాత్రం తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

# మిషన్ భగీరథ తాగు నీటిపై ప్రజలకు విశ్వాసం కలిగించాలి

**ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్ల వాడకాన్ని తగ్గించాలి**

**గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు**

**మిషన్ భగీరథ బోర్డు సమావేశంలో అధికారులకు దిశానిర్దేశం చేసిన మంత్రి సీతక్క**



**హైదరాబాద్, మహా :** మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటిపై ప్రజలకు విశ్వాసం, అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ మంత్రి డాకర్ట్ దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ వ్యవస్థను ఏర్పాటు చేసినా ప్రజలు ఇంకా ఆర్వో ప్లాంట్లు, బోరు నీళ్లపై ఆదారపడటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. సచివాలయంలో బుధవారం నాడు మిషన్ భగీరథ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవువున్న శుద్ధమైన తాగు నీటిపై ప్రతి గ్రామ పంచాయితీలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆర్వో నీరు, బోరు నీటి ద్వారా దీర్ఘ కాలంలో ఏ విధమైన సమస్యలు తలెత్తుతాయో ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు విధిగా మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగు నీటిని వినియోగించేలా ప్రత్యేక డ్రైవ్స్ నిర్వహించాలని చెప్పారు. మిషన్ భగీరథ నీటి నాణ్యత ను ప్రజలకు వివరించేలా రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు సదస్సులు నిర్వహించాలన్నారు. రాబోవు వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా ఫిబ్రవరి, మార్చి మాసాల్లో క్రాష్ ప్రోగ్రాం నిర్వహించి డిపార్ట్ మెంట్ అధికారులను, పంచాయతీలను సన్నద్ధం చేయాలని సీతక్క ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డిఎస్ లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఇఎన్ సీ కృపాకర్ రెడ్డి, బోర్డు డైరెక్టర్లు హజరయ్యారు.

# సీఎం అంటే కామన్ మ్యానే

**సీఎంగా నాకు ఎటువంటి అసంతృప్తి లేదు**

**ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో వారిదే ఫైనల్**

**మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే**



**ముంబై:** మహారాష్ట్ర సీఎం ఎవరు కానున్నారనే అంశంపై దేశవ్యాప్తంగా చర్చ ప్రస్తుతం కొనసాగుతుంది. ఏ ఇద్దరు పొలిటీషియన్స్ కలిసినా ఇదే అంశంపై చర్చిస్తున్నారు. ప్రజలు కూడా మహావైపు చూస్తూ ఎవరు సీఎం అవుతుండొచ్చు అనే ఆలోచనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే తన పదవికి రాజీనామా చేయడంతో ఆయన విషయంలో ఓ క్లారిటీ వచ్చిందని, ఇగ మిగిలిన లీడర్లు ఫడ్నవీస్, అజీత్ పవార్.. వీరిద్దరిలో ఎవరవుతారంటూ లెక్కలు వేస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఏక్ నాథ్ షిండే సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర సీఎం ఎవరు అనేది ఓ క్లారిటీ ఇచ్చారు. పరోక్షంగా తాను అవడంలేదంటూ చెప్పకనే చెప్పుకొచ్చారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మహారాష్ట్ర సీఎం ఎంపిక విషయం, ప్రభుత్వ ఏర్పాటు విషయంలో ప్రధాని మోదీ, అమిత్ షాలదే తుది నిర్ణయం. ఈ విషయంలో వారు ఏ నిర్ణయం తీసుకున్నా నాకు ఓకే. మహాయుతి కూటమికి అద్భుత విజయాన్ని మహారాష్ట్ర ప్రజలకు మరొకమారు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఎన్నికల సమయంలో నేను ఎంతో శ్రమించాల్సి వచ్చింది. ఈ క్రమంలో నేను రోజుకు రెండు లేదు మూడు గంటల మాత్రమే నిద్రపోయాను. ఒక కార్యకర్తలా చెప్పులరిగేలా నేను పనిచేసి మహాయుతి విజయంలో భాగం అయ్యాను. సీఎంగా నాకు ఎటువంటి అసంతృప్తి లేదు. నా దృష్టిలో సీఎం అంటే అందరిలాగే కామన్ మ్యానే. నేను సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చాను. పేద ప్రజల కష్టాలు ఎలా ఉంటాయో నాకు తెలుసు. అందుకే అన్నీ వర్గాల ప్రజల కష్టాలు తీర్చే విధంగా హామీలు ఇచ్చాం. వాటిని ఖచ్చితంగా అమలు చేస్తాం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మహాయుతి ముందుకు వెళ్తుంది. సీఎంగా ఉన్న సమయంలో ప్రధాని మోదీ, అమిత్ షాలు నాకు ఎంతో అండగా నిలిచి ధైర్యాన్ని ఇచ్చారు. మహా సీఎం ఎంపిక విషయంలో వారితో మాట్లాడాను. వారు ఏ నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటా' అంటూ సీఎం ఏక్ నాథ్ షిండే వ్యాఖ్యానించారు.

# సార్ మీ ఆప్యాయత ఎంతో విలువైంది

**ప్రధాని మోదీని కలిసిన పవన్**

**పీఎంను కలిసినందుకు ఏపీ డిప్యూటీ సంతోషం**



**మహా:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. హస్తినలో కేంద్రమంత్రులను కలిసి ఏపీకి రావాల్సిన నిధులపై వారితో చర్చించారు. ఆ నిధులను విడుదల చేయాలని వారిని కోరారు. ఇటు ప్రధాని నరేంద్ర మోదీని కూడా పవన్ కల్యాణ్ కలిశారు. అనంతరం కొద్దిసేపు మోదీతో పవన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులు, ఏపీకి సంబంధించి నిధులపై మోదీతో పవన్ చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధానితో సమావేశం తరువాత పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. 'ప్రధాని మోదీ నాపై చూపిన అభిమానం, ఆప్యాయత ఎంతో విలువైంది. పార్లమెంటు సమావేశాల సమయంలో కూడా తన విలువైన సమయాన్ని నా కోసం కేటాయించారు. నాడు గాంధీనగర్ లో ప్రారంభమైన మోదీతో నా తొలి సమావేశం నేడు ఈ భేటీ వరకు, మోదీకి పని పట్ల నిబద్ధత, దేశం పట్ల ఉన్న ప్రేమ నిజంగా ఎంతో స్ఫూర్తిదాయకం' అంటూ అందులో పవన్ పేర్కొన్నారు.

# ప్రజానిర్ణయమే నా నిర్ణయం

**ఇథనాల్ పరిశ్రమపై నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి**

**రైతులపై కేసులు పెట్టొద్దని డిమాండ్**



**హైదరాబాద్, మహా :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ లో నిర్మించతలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ విషయంలో స్థానిక ప్రజల నిర్ణయమే తన నిర్ణయమని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమ ఏర్పాటు కోసం భూసేకరణ తదితర అంశాలపై చర్చించేందుకు వచ్చిన స్థానిక ఆర్ డీవోపై స్థానిక రైతులు తిరుగుబాటు చేసి తరిమి కొట్టడంతో ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో మహేశ్వర్ రెడ్డి స్పందిస్తూ తాను వ్యక్తిగత పనులపై అందుబాటులో లేనని స్థానిక ప్రజలకు తెలిపుతూ, ఇథనాల్ పరిశ్రమపై స్థానికులు ఏ నిర్ణయం తీసుకుంటే అదే తన నిర్ణయమని స్పష్టం చేశారు. స్థానికులపై పోలీసులు ఎలాంటి కేసులు నమోదే చేయొద్దన్నారు. పరిశ్రమ ఏర్పాటును వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇథనాల్ పరిశ్రమను జనావాసాలకు దూరంగా తరలించాలని పలుమార్లు ఉన్నతాధికారులను కోరడం జరిగిందన్నారు. ఈ సమస్యపై గుండంపల్లి రైతులతో చర్చించి న్యాయపరంగా పోరాడుదామని కూడా తెలపడం జరిగిందన్నారు. దిలావర్ పూర్ జేఏసీ నేతలతో కూడా రెండు పర్యాయాలు చర్చించానని, సమస్యను ముఖ్యమంత్రితో పాటు సంబంధిత మంత్రి, ఇతర అధికారులతో కూడా చర్చించానని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఆరోపించిన ఏలేటి ప్రజలు కొంత సంయమనం పాటించాలని, సమస్యపై శాంతియుతంగా పోరాటం చేద్దామన్నారు. పరిశ్రమను థరలించేంత వరకు శాంతియుత పోరాటం చేద్దామని ప్రజలకు తెలిపారు. ప్రజా నిర్ణయమే తన నిర్ణయమని, వారి కోసం ఎంతవరకైనా పోరాడుతానని స్పష్టం చేశారు. ఇథనాల్ పరిశఅరమ ఏర్పాటును నిలిపి వేసేంత వరకు పోరాటం చేస్తానని, ప్రజలెవరూ ఆందోళన చెందొద్దన్నారు.

# ఏడాదిలో ఎంత మార్పు

**ట్రాఫిక్ కష్టాలకు చెక్ దిశలో చర్యలు వేగవంతం**

**కాలుష్యానికి ఫుల్ స్టాప్ పెట్టాలని నిర్ణయం**

**విశ్వనగరంగా హైదరాబాద్**

**పాతికేళ్ల అభివృద్ధికి రేవంత్ సర్కార్ మాస్టర్ ప్లాన్-2050**



**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ నగరాన్ని విశ్వ నగరంగా మార్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే వచ్చే 25 ఏళ్ల అవసరాలకు తగ్గట్టుగా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ 2050 సిద్ధం చేస్తోంది. రోజురోజుకు నగరంలో పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా మహా నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ఫ్యూచర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సర్కార్ అన్ని రకాలుగా కసరత్తు చేస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్ 07 తో ఏడాది పూర్తవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది కాలంలో హైదరాబాద్ అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలపై సీఎంవో ఒక ప్రకటన విడుదల చేసింది.

హైదరాబాద్‌లో ప్రధాన సమస్యగా ఉన్న ట్రాఫిక్ సమస్యలను తొలగించేందుకు రూ. 2232 కోట్లతో రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్, రూ.1,580 కోట్లతో నాగ్‌పూర్ నేషనల్ హైవేపై డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలకు సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ముఖ్యంగా మెహిదీపట్నం వద్ద స్కైవాక్ నిర్మాణానికి రక్షణ శాఖ పర్మిషన్ తెప్పించడం రేవంత్ రెడ్డి సాధించిన గొప్ప విజయం. రూ. 24,237 కోట్లతో మెట్రో రెండో దశ పనులకు కేబినెట్ ఆమోదం తెలపటంతో పాటు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రానికి కూడా పంపించారు. కేంద్రం నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే పనులు పనులను ణొదలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. నగరం చుట్టూ దాదాపు రూ.18 వేల కోట్లతో ఆర్‌ఆర్‌ఆర్ నిర్మించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. భూ సేకరణ విషయంలో దృష్టి పెట్టిన ప్రభుత్వం అధికారులతో తరచూ సమావేశాలను నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు సలహాలు, సూచనలను ఇస్తోంది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల నిర్మాణానికి రూ. 8,996 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసి రూ.596 కోట్ల అంచనాలతో వరదనీటి కాల్వలను, కూడళ్లలో వర్షపు నీరు నిలవకుండా భూగర్భబావులను ఏర్పాటు చేసే ప్రక్రియను శరవేగంగా సాగిస్తోంది. కేబీఆర్ పార్కు చుట్టూ రూ.826 కోట్లతో 6 జంక్షన్లను అభివృద్ధి చేయాలని సంకల్పించి సర్వేను పూర్తి చేయించడంతో పాటు పనులకు శంకుస్థాపన చేయనుంది. రూ.360 కోట్లతో మీరాలం చెరువు వద్ద 4 లేన్ల ఫ్లైఓవర్ నిర్మించేందుకు సిద్ధమైంది.

వీటితో పాటు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ నిర్మించేందుకు కంకణం కట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెట్టుబడలను కూడా భారీగానే ఆకర్షించింది. ఫార్మాసిటీతో పాటు ఏఐ నగరం, సాఫ్ట్‌వేర్, లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ టెక్నాలజీ వంటి అధునాతన టెక్నాలజీ పరిశ్రమల కేంద్రంగా ఫ్యూచర్ సిటీని తీర్చిద్దబోతుంది. యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీకి ఇప్పటికే రేవంత్ రెడ్డి సర్కార్ శంకుస్థాపన చేసి త్రగతులను ప్రారంభించేందుకు సిద్ధమైంది. స్కిల్ యూనివర్సిటీ ఛైర్మన్ గా ఆనంద్ మహీంద్రాను నియమించడంతో పాటు పాలక వర్గాన్ని కూడా ప్రకటించింది. త్వరలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా నెలకొల్పబోతున్న రాష్ట్ర ప్రభుత్వం త్వరలో జరుగబోయే ఒలింపిక్ గేమ్స్ కు ఆతిథ్యం ఇచ్చేందుకు సన్నద్ధమైంది. మహానగర పరిధిలోని చెరువులు, నాళాలు, గవర్నమెంట్ ఆస్తుల పరిరక్షణకు హైడ్రాను ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రియల్టర్ల కబ్జాలకు చెక్ పెట్టడంతో పాటు కాలుష్యం నుంచి నగరాన్ని రక్షించేందుకు కంకణం కట్టుకున్నట్లు చెప్పకనే చెప్పింది. నగరంలో ప్రవహిస్తోన్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకొచ్చి నగరానికి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తోంది. మూసీతో పాటు నగరంలోని జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలను కూడా సిద్ధం చేయడంతో పాటు జలశయాల పరివాహక ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలు, ఫాంహౌజజ్ లపై కొరడా జళిపిస్తోంది. మూసీలో చేరుతున్న మురుగును పూర్తిగా శుభ్రం చేసేందుకు ఇప్పటికే ఉన్నవాటితో పాటు కొత్తగా 39 ఎస్‌టీపీలను ఏర్పాటు చేసేందకు ప్రభుక్వం సన్నద్ధమైంది. ఎల్లంపల్లి నుంచి 20 టీఎంసీల నీటిని తరలించి హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీర్చాలన్న ఆలోచనతో ప్రభుత్వం భారీ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఇందుకు సంబంధించిన డీపీఆర్ ను సిద్ధం చేయాలని నీటి పారుదల శాఖను ఆదేశించింది. బాపూఘాట్‌ను మరింత అందంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటమే కాకుండా.. గాంధీ ఐడియాలజీ సెంటర్ ను ఏర్పాటు చేయడం ద్వారా గాంధీ బోధనలను, ఆయయన అహింసా విధానాన్ని ప్రపంచానికి చేటే క్రమంలో రాష్ట్రం పాత్రను ఉండేందుక కావాల్సిన ఏర్పాట్లను ప్రభుక్వం ప్రారంభించింది.

EDITORIAL ఎడిటోరియల్

# ఇది కదా ప్రజాపాలన అంటే !



రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల మాట విన్నది.ప్రజల ఆవేదన సబబని భావించింది.నిర్మల్ జిల్లాలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజాభీష్టానికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ నిర్ణయం తీసుకున్నారు. ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనపై ముఖ్యమంత్రి కార్యాలయానికి నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక నివేదికను అందించారు.ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం వేగంగా నిర్ణయం తీసుకున్నది.ప్రజల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇథనాల్ పరిశ్రమ అనుమతులు,షరతులు,స్థానికుల ఆందోళనపై సీఎం వివరాలు తెప్పించుకున్నారు.

ఈ నేపథ్యంలో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన అనుమతులను పునః సమీక్షించాలని ప్రభుత్వం నిర్ణయించింది.ప్రజల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని స్థానికంగా ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.అంతేగాక,అవసరమైతే పరిశ్రమ అనుమతులను రద్దు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు సమాచారం అందుతున్నది.ప్రస్తుతానికి ప్రభుత్వ సూచనల మేరకు ఇథనాల్ ఫ్యాక్టరీ పనులు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇథనాల్ పరిశ్రమను వ్యతిరేకిస్తూ గ్రామస్థులు,స్థానికుల ఆందోళన కార్యక్రమాలు గడచిన ఏడాది కాలంగా జరుగుతున్నాయి.

కెసీఆర్ అధికారంలో ఉంటే యిలాంటి నిరసనలు జరిగేవా?
ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేసే వారు కాదా?అని పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల గోడు వినబడింది.కనుక గత ప్రభుత్వ నిర్ణయాలను పునః సమీక్షిస్తున్నది.

**ఈ నవంబర్ నాటికి దిలావర్ పూర్ లో ఉద్యమాలు ఉధృత రూపం దాల్చాయి.ఈ ఉద్యమం వెనుక 'బిఆర్ఎస్ నాయకత్వం' ఉన్నట్టు పోలీసు వర్గాలు అనుమానిస్తున్నవి.ఆందోళనకారులు పోలీసులపై దాడులు చేశారు మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు.నవంబర్ 26న జాతీయ రహదారిపై రాస్తారోకో చేయడంతో రవాణా వ్యవస్థ స్తంభించింది.అక్కడికి వచ్చిన ఆర్డీవోను అడ్డుకుని,కారుకు నిప్పు పెట్టడానికి ప్రయత్నాలు జరిగాయి.ఉద్రిక్తతలకు బిఆర్ఎస్ ఆజ్యం పోసినట్లు ప్రచారం ఉన్నది.**

'ఇథనాల్' పాపం కేసీఆర్ ప్రభుత్వానిదేనని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.ఈ పరిశ్రమకు అనుమతులిచ్చిన కేటీఆర్ బాధ్యత వహించాలని ఆయన అన్నారు.నిర్మల్ లో ఏర్పాటు చేయనున్న ఇథనాల్ కంపెనీకి సంబంధించి సంచలన వాస్తవాలు వెల్లడవుతున్నాయి.గతంలో తలసాని కుటుంబం డైరెక్టర్లుగా ఉన్న 'పిఎంకె డిస్టిలేషన్స్ కంపెనీ' యాజమాన్యంలో ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగాయి.ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్నది తలసాని కుటుంబమేనని తెలుస్తోంది.దిలావర్ పూర్ లో ఇథనాల్ కంపెనీకి అనుమతులు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చింది.ఇదే కంపెనీలో గతంలో డైరెక్టర్లుగా తలసాని శ్రీనివాస్ యాదవ్ కొడుకు తలసాని సాయి కిరణ్,తలసాని కుటుంబ సభ్యులు వ్యవహరించారు.ఇది ఇథనాల్ కంపెనీ వెనకున్న చిదంబర రహస్యం. గత ప్రభుత్వం ఇచ్చిన ఇథనాల్ ఫ్యాక్టరీ అనుమతిపై పునరాలోచన చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రం,గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మాణమవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా 2023 డిసెంబర్ నుంచి ఉద్యమం ఊపందుకుందంటే దీని వెనుక ఎవరున్నారో అర్థం చేసుకోవచ్చు.లోక్ సభ ఎన్నికల అనంతరం ఊపందుకున్న ఫ్యాక్టరీ నిర్మాణ పనులను ఆపేయాలని కోరుతూ 2024 జులై 20 న ప్రారంభించి,శాశ్వత దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని, రిలే నిరాహార దీక్షలు జరుగుతున్నవి.రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి ఆగస్ట్ 14 న జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఆ ప్రాంత గ్రామాల మహిళలు సహా, వందలాది మంది తరలి వెళ్ళి గోడు వినిపించారు.ఆగస్ట్ 17 న ఒక బృందం హైదరాబాద్ ప్రజా భవన్ కు వచ్చింది.ఆగస్ట్ 28 న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామాల ప్రజలతో కలెక్టర్ ఒక సమావేశాన్ని కూడా నిర్వహించారు.

వ్యవసాయ ,రెవెన్యూ ,నీటి పారుదల,కాలుష్య నియంత్రణ మండలి శాఖల అధికారులు,ఇథనాల్ కంపెనీ ఇచ్చిన తప్పుడు సమాచారాన్ని లోతుగా పరిశీలించకుండా, వాటిపై నిపుణులతో చర్చించకుండా, స్థానిక ప్రజలకు ఎటువంటి అవగాహన కల్పించకుండా, వారి అనుమానాలు తీర్చకుండా కంపెనీ ఏర్పాటుకు అన్ని అనుమతులు మంజూరు చేశారు.ఆ ప్రాంతం పంటలు పండని బీడు భూమి అన్నట్లుగా,దగ్గరలో గ్రామాలు ఏవీ లేవన్నట్లుగా,వన్య ప్రాణుల సంచారం అసలు లేనట్లుగా, కంపెనీ నుండి కాలుష్యం అసలు విడుదల కాదన్నట్లుగా పరిశ్రమ యజమానులు ,స్థానిక అధికారులు వ్యవహరించారు.ఇథనాల్ కంపెనీ ప్రతినిధులు వేలాది కరపత్రాలు ప్రచురించి, వాటిపై తమ పేరు లేకుండా, భవిష్యత్తులో ఏదైనా తేడా వస్తే, ఎటువంటి బాధ్యత తీసుకోవాల్సిన అవసరం లేకుండా, తమ కంపెనీ వస్తే కలిగే లాభాల గురించీ, రైతులకు జరిగే మేలు గురించీ, తప్పుడు హామీలతో గ్రామాలలో ప్రచారం చేస్తుంటే, ప్రభుత్వ అధికారులు అడ్డుకోలేదు.

ఇథనాల్ కంపెనీలు ప్రధానంగా బియ్యం,నూకలు, మొక్కజొన్న, తీపి జొన్న పంటల ఆధారంగా ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలో మన రాష్ట్ర అవసరాలకు తగినంతగా చెరకు ఉత్పత్తి లేదు కనుక, వరి,మొక్కజొన్న, జొన్న పండించే రైతులకు ప్రస్తుత ఇథనాల్ కంపెనీల వల్ల లాభం జరుగుతుందని ప్రచారం చేస్తున్నారు. ఇథనాల్ పాలసీ వచ్చిన గత మూడేళ్లలో చిత్తనూరు తో సహా ఏ రాష్ట్రం లోనూ, నేరుగా రైతుల నుండీ ఏ ఇథనాల్ కంపెనీ ఈ పంటలు కొనలేదు. పైగా ఇథనాల్ కంపెనీలకు ప్రోత్సాహం పేరుతో, భారత ప్రభుత్వమే బియ్యాన్ని సరఫరా చేసింది. పేద ప్రజలకు ఆహారంగా కిలో 29 రూపాయలకు భారత్ రైస్ పేరుతో ఇవే బియ్యం అమ్మిన భారత ప్రభుత్వం, అదనపు బియ్యం కావాలన్న కర్ణాటక ప్రభుత్వానికి కిలో 31 రూపాయలకు ఇవే బియ్యం అమ్మిన మోడీ ప్రభుత్వం,20212022 ఇథనాల్ సరఫరా సంవత్సరంలో, ఈ ఇథనాల్ కంపెనీలకు మాత్రం 14 లక్షల టన్నుల బియ్యం కిలో 20 రూపాయలకు సబ్సిడీ ధరపై సరఫరా చేసింది.

**దేశంలో ఆహార కొరత ఏర్పడుతుందనే పేరుతో ఇదే ప్రభుత్వం 2023 జులైలో ఇథనాల్ కంపెనీలకు బియ్యం సరఫరాపై నిషేధం విధించింది.ఆ తరువాత నూకల ఎగుమతులపై ,ఇథనాల్ కోసం నూకలు సరఫరా చేయడంపై కూడా నిషేధం విధించింది. సబ్సిడీ బియ్యం అందని ఆ సమయంలో కూడా ఇథనాల్ ఉత్పత్తిని కంపెనీలు నిలిపి వేశాయి తప్ప , నేరుగా రైతుల నుండీ కనీస మద్దతు ధరలకు ధాన్యం కొనడానికి ఏ రాష్ట్రం లోనూ , ఏ ఇథనాల్ సంస్థ సిద్దం కాలేదు. గత డిసెంబర్ నుంచి ఇథనాల్ పరిశ్రమల యాజమానుల సంఘం పదేపదే కేంద్ర ప్రభుత్వానికి సబ్సిడీ బియ్యం కోసం విజ్ఞప్తి చేస్తూ వచ్చింది.దేశంలో మొక్క జొన్న ధరలు పెరిగిపోయాయని, విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి వీలుగా 50 శాతం ఉన్న దిగుమతి సుంకాన్ని జీరో శాతానికి తీసుకు రావాలని కేంద్రాన్ని కోరాయి. రైతుల నుంచి నేరుగా కనీస మద్దతు ధరలకు మొక్క జొన్న కొనడానికి సిద్దం కాలేదు.**

దేశంలో చక్కెర ధరలను నియంత్రించడానికి మొలాసిస్ కాకుండా చక్కెరను,చెరకు రసాన్ని, చక్కెర సిరప్ ను కూడా ఇథనాల్ తయారీకి వినియోగించకుండా కేంద్ర ప్రభుత్వం 2023 డిసెంబర్ 7 న నిషేధం విధించింది.దానిని కూడా తొలగించాలని ఇథనాల్ కంపెనీలు, మహారాష్ట్ర చక్కర కర్మాగారాల యాజమాన్యాలు విజ్ఞప్తి చేశాయి.

దేశంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ప్రజలు గగ్గోలు పెడుతున్నా పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం, ఇథనాల్ కంపెనీల మేలు కోసం మాత్రం గత ఆగస్ట్ 29 నుంచి ఇథనాల్ కంపెనీలు బియ్యం,నూకలు,చెక్కర,చెరకు రసం,చెక్కెర సీరప్ వినియోగించుకోవడానికి అనుమతి ఇచ్చింది.భారత ఆహార సంస్థ ఆగస్ట్ నుంచి, అక్టోబర్ మధ్య బియ్యం' ఓపెన్ మార్కెట్ సేల్స్ స్కీమ్' టెండర్ లలో ఇథనాల్ కంపెనీలు కూడా పాల్గొని, 23 లక్షల టన్నుల బియ్యాన్ని కొనుగోలు చేయడానికి అనుమతిని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.అంటే ఈ కంపెనీలు ఇకపై రైతుల నుంచి ఏ పంటనూ నేరుగా న్యాయమైన ధరలు ఇచ్చి కొనుగోలు చేయవు.

**రాష్ట్రంలో ఏర్పడే ఇథనాల్ కంపెనీలు రైతులకు చేసే మేలు, లాభం ఏమీ లేదు.రైతులకు అందాల్సిన సాగు నీళ్ళను కూడా ఈ కంపెనీలు కబ్జా చేస్తాయి. స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాయన్న గ్యారంటీ అసలు లేదు. ఇప్పటికే పని చేస్తున్న ఇథనాల్, ఇతర పరిశ్రమలలో స్థానికులకు కాకుండా బయట నుండీ వలస వచ్చిన లేదా చవక కూలీ రేట్లకు పని చేసే కార్మికులనే నియమించుకుంటున్నారు. రైతులకు, గ్రామీణ ప్రజలకు ఇక మిగిలేది కాలుష్యం, విష వాయువులే.**

నారాయణ పేట జిల్లా, మరికల్ మండలం' చిత్తనూరు' గ్రామ సమీపంలో 2022 లో ఇథనాల్ ఉత్పత్తిని ప్రారంభించిన కంపెనీ పరిధిలో ఇవే అనుభవాలు అక్కడి స్థానిక ప్రజలకు ఉన్నాయి.కంపెనీలో ఉత్పత్తి ప్రారంభమయిన కొద్ది రోజులకే విష వాయువుల ఆధారిత దుర్వాసన,పక్కనే ఉన్న నదీ జలాలు కలుషితం కావడం, వాటిని తాగిన పక్షులు, మేకలు, జింకలు చనిపోవడం, ఆ నీళ్ళలో దిగిన పిల్లలకు చర్మ సమస్యలు రావడం, కంపెనీ నుండీ ట్యాంకర్ లతో వ్యర్థాలను బయటకు తెచ్చి, రోడ్ల పక్క, పంట పొలాలలో పడవేయడం, లాంటి ఘటనలతో రైతులు, గ్రామాల ప్రజలు ఉలిక్కి పడ్డారు. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ పేరుతో సంఘటితమయ్యి అప్పుడే ఉద్యమం ప్రారంభించారు.

తొలుత కాలుష్యాన్ని మాత్రమే సమస్య అనుకున్న అక్కడి రైతులు ,క్రమంగా తమ పంట పొలాల సాగుకు హక్కుగా దక్కాల్సిన కోయిల్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 4 టీ ఎం సీ ల నీళ్ళను కంపెనీ కొల్ల గొడుతున్న విషయం కూడా గుర్తించారు. రెండు సంవత్సరాల పాటు వివిధ రూపాలలో నిరసనలు, పోరాటాలు సాగించారు. ఇథనాల్ ఉత్పత్తి వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండబోవని కంపెనీ యాజమాన్యం హామీ ఇస్తూ అనేక వీడియోలు కూడా విడుదల చేసింది.

అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాలు చెప్పి,చట్టాలను ఉల్లంఘించిన యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించింది. అక్రమ కేసులు పెట్టింది. నాయకులను పోలీస్ స్టేషన్ లో హింసించి జైలుకు పంపింది.

2023 డిసెంబర్ లో రాష్ట్రంలో అధికారం మారింది. పాత అధికార పార్టీ వాళ్ళు ఓడిపోయి కొత్త అధికార పార్టీ వాళ్ళు స్థానికంగా గెలిచారు. కానీ , కంపెనీ యాజమాన్యం మాత్రం అప్పటి నుండీ ఇప్పటి వరకూ నిరాటంకంగా విష కాలుష్యాన్ని వెదజల్లే తన ఫ్యాక్టరీని నడిపిస్తూనే ఉంది. ఇప్పుడు ఫ్యాక్టరీ వెదజల్లే దుర్వాసన 35 కిలో మీటర్లకు విస్తరించింది. ఒక మండలంలో ఉండే మూడు గ్రామాలను దాటి, ప్రస్తుతం 7 మండలాలలో 54 గ్రామాలకు విష వాయువులు వ్యాపిస్తున్నాయి.

గాలిలో కర్బన శాతం పెరుగుతున్నది. వ్యర్థాలను శుద్ధి చేయడం లేదు. కాలుష్యం , దుర్వాసన భయంతో ఈ గ్రామాల పరిధిలో వ్యవసాయ పని చేయడానికి కూలీలు రావడం లేదు. కంపెనీలో విడుదలయ్యే కార్బన్ డై యాక్సైడ్ ను బంధించి, సోడా కంపెనీలకు సరఫరా చేస్తామన్న యాజమాన్య హామీ అమలు కావడం లేదు. దానిని కూడా బయటకే వదులుతున్నారు.

**నిజానికి కంపెనీలో వ్యర్థాలను ఎలా శుద్ధి చేస్తున్నారో, ఎప్పటికప్పుడు కంపెనీ రిజిస్టర్లో నమోదు చేయాలి. వాటి పరిశీలనకు బయట వ్యక్తులను అనుమతించరు అలాగే ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు కూడా పంపాలి. కానీ అలాంటి నివేదిక ఏదీ ఆ సంస్థ వెబ్ సైట్ పై కనిపించడం లేదు.. ఈ మధ్య కాలంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ బృందం రెండు సార్లు కంపనీని సందర్శించినా, అంతా సవ్యంగానే ఉందని అబద్ధపు రిపోర్టులను విడుదల చేస్తున్నది.**

ఈ అనుభవాన్ని చిత్తనూరు వెళ్ళి చూసి వచ్చిన దిలావర్ పూర్ ప్రజలు, తమ ప్రాంతానికి వచ్చే ఇథనాల్ కంపెనీ ఎలాంటి విధ్వంసాన్ని సృష్టించనుందో అర్థం చేసుకున్నారు.



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

## మంగళ గ్రహంపై నీటి జాడ

భూగ్రహంపై 70 శాతం నీళ్లే ఉన్నాయి. నీరు గాలిలో, పర్వతాలపై కూడా నిక్షిప్తమై ఉంటుంది. ఓ అంచనా ప్రకారం భూమిపై దాదాపుగా 4.3 బిలియన్ ఏళ్ల నుంచి నీటి జాడ ఉంది. అదే విధంగా ఇతర గ్రహాలపై నీటి జాడల కోసం అణ్వేషణ కొనసాగుతోంది. ఇప్పుడు మార్స్ గ్రహంపై కూడా నీటి జాడలున్నట్టు తెలుస్తోంది. జిర్కోన్‌ను అధ్యయనం చేసినప్పుడు 4.45 బిలియన్ ఏళ్ల పాతదని తెలిసింది. దీనిలోపల ఇనుము, అల్యూమినియం, సోడియం ఆనవాళ్లు కన్పించాయి. పర్వతాల ముక్కలే కాకుండా ఇందులో జిర్కోన్ కూడా లభించింది. ఇవి 4.48 బిలియన్ ఏళ్ల నుంచి 4.43 బిలియన్ ఏళ్ల మధ్యకాలంలో తయారైనవి. వీటిని అధ్యయనం చేసేక్రమంలో హైడ్రో థర్మల్ ప్రక్రియ ద్వారా రుజువులు లభ్యమయ్యాయి. మంగళ గ్రహం నుంచి పడిన ఉల్కాపాతం ద్వారా ఈ వివరాలు వెల్లడయ్యాయి. భూమిపై పడిన అన్ని ఉల్కాపాతాల్లో కొన్ని పక్క గ్రహాల్నించి వచ్చినవి. 1970లో లభించిన రుజువులు మంగళ గ్రహంపై నీటి రుజువులు మొదటిసారిగా 1970లో లభించాయి. నాసాకు చెందిన మెరినర్ 9 అంతరిక్ష ప్రయోగంతో మంగళ గ్రహంపై నదీ లోయల చిత్రాలు తీసింది. ఆ తరవాత మార్స్ గ్లోబల్ సర్వేయర్, మార్స్ ఎక్స్‌ప్రెస్ సహా ఆర్బిటల్ మిషన్ కూడా ఆధారాలు సేకరించింది. భూమిలానే మంగళ గ్రహం నిర్మాణం దాదాపుగా 4.5 బిలియన్ ఏళ్ల క్రితం జరిగింది. మంగళ గ్రహం చరిత్రలో 4 భూ వైజ్ఞానిక కాలం ఉంది. అమెజానియన్, హరప్పేరియన్, నోవాచియన్, ప్రీ నోవాచియన్ కాలాలివి. మంగళ గ్రహం నివాస యోగ్యమా మంగళ గ్రహంపై ఒకప్పుడు నివాసం ఉండేదా, నీటి అవసరం కూడా ఉండి ఉండేది. కానీ మంగళ గ్రహం



నుంచి వెలుగుచూసిన ఉల్కాపాతంలో లభించిన ఖనిజం జిర్కోన్ రీసెర్చ్‌తో కొత్త విషయం వెలుగు చూసింది. దాదాపుగా 4.45 బిలియన్ ఏళ్ల క్రింత జిర్కోన్ క్రిస్టల్ ఏర్పడినప్పుడు అక్కడ నీళ్లుండేవి. మంగళ గ్రహంపై నీటి జాడలు అత్యంత ప్రాచీన రుజువులివి.

# వింటర్‌లో ఏ ఫుడ్ బెటర్..?

**మహా, ఆరోగ్యం:** ప్రస్తుతం శీతాకాలం. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతుంది. ఉదయం, రాత్రుల్లో అయితే చలి కారణంగా ఇంట్లో నుంచి బయటకు రావాలంటేనే జనాలు వణుకుతున్నారు. ఈ క్రమంలో ప్రజలు చలి నుంచి కాపాడుకునేందుకు ఉన్ని దుస్తువులను ధరిస్తున్నారు. దీంతో వాటికి కూడా గిరాకీ పెరిగింది. అదేవిధంగా ఫుడ్ విషయంలో శీతాకాల సమయంలో అత్యంత జాగ్రత వహించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. శీతాకాలంలో ఇమ్యూనిటీ తగ్గే కాలం కాబట్టి తప్పనిసరిగా ఫుడ్ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో కాంప్రమైజ్ కావొద్దని, ఖచ్చితంగా బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. దీంతో జీర్ణశక్తి కూడా పెరుగుతుందని చెబుతున్నారు. శరీరం మంచి ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామాలు, ఇతర సాధనాలు కూడా ఈ సమయంలోనే ఎక్కువగా చేయాలని వారు చెబుతున్నారు. చలికాలంలో ఏది తిన్నా కూడా త్వరగా అరిగిపోతుంది. తిన్నది కూడా ఒంటికి పడుతుంది. దీంతో శరీరం కూడా ఆరోగ్యంగా ఉంటుంది. అందువల్ల శీతాకాలంలో ఎక్కువ పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే బెటర్ అని చెబుతున్నారు వైద్య నిపుణులు. వీటితోపాటు చిరుధాన్యాలను ఎక్కువగా తీసుకోవాలని, కూరగాయలను ఎక్కువగా తీసుకోవాలని చెబుతున్నారు. గుడ్డు, నెయ్యి, వెచ్చని పాలు, నువ్వులు, ఆకు కూరలు ఆహారంలో ఉండేలా చూసుకుంటే బెటర్ అని వారు సూచిస్తున్నారు.



### డ్రై ఫుడ్స్ సో బెటర్..

'వింటర్ లో బాదం, వాల్ నట్ లను ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవాలి. దీంతో శరీరంలోని నాడీ వ్యవస్థ మెరుగుగా పని చేస్తుంది. దీంతో నిత్యం అలిసిపోకుండా చురుగ్గా ఉంటారు. ఇటు గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. వీటితోపాటు రాగి జావను కూడా తీసుకోవాలి. రాగి జావను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల శరీరానికి కాల్షియం పుష్కలంగా అందుతుంది. ఇదేకాకుండా రక్తహీనత, మధుమేహం ఉన్నవాళ్లకు ఇది ఒక ఔషధంలా పనిచేస్తుంది. ఆ వ్యాధులను నియంత్రించడంలో రాగిజావ కీలకంగా పనిచేస్తుంది' అని నిపుణులు చెబుతున్నారు.



### గ్రీన్ టీని ఇలా తయారు చేసుకోండి..

వీటితోపాటు చాలామంది చలికాలంలో టీని ఎక్కువగా తాగుతుంటారు. అలా ఎక్కువగా తాగకుండా గ్రీన్ టీని తాగాలని పేర్కొంటున్నారు. లెమన్ గ్రాస్, తులసి, అల్లంను కలిపి హెర్బల్ గ్రీన్ టీని తయారు చేసుకుని తాగితే శరీరం బలంగా ఉండేందుకు దోహదం చేస్తాయని వారు వివరిస్తున్నారు. దీంతోపాటు జీర్ణక్రియ మెరుగవడమే కాకుండా అవసరమైన ఎంజైముల ఉత్పత్తికి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెబుతున్నారు. ఈ పానీయం శరీరానికి వెచ్చదనం, మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వివరిస్తున్నారు.

### ఎండలో కూడా కొద్దిసేపు...

ఈ సమయంలో ఎండ తీక్షణంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఉదయాన్నే లేచి కొద్ది సేపు అలా ఎండలో గడిపితే విటమిన్ డీ కూడా ఎక్కువగా లభించే అవకాశం ఉంటుందని వారు పేర్కొంటున్నారు. ఇలా శీతాకాలమంతా ఫుడ్ విషయంలో జాగ్రత్త తీసుకుంటే శరీరం ఆరోగ్యంగా ఉండడమే కాకుండా గ్రోత్ కూడా కనిపిస్తుందని చెబుతున్నారు. శీతాకాలం కారణంగా వృద్ధులు, చిన్న పిల్లలు పలు జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. ఉన్న దుస్తువులతోపాటు వైద్యుల సలహా మేరకు వారు ఫుడ్ ను తీసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా శీతాకాలంలో జాగ్రతలు తీసుకుంటే గుడ్ హెల్త్ మీ సొంతమని వారు సూచిస్తున్నారు.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

- పలు శాఖల అధికారులపై ఫిర్యాదులు వస్తున్నాయి
- పునరావృతం అయితే సహించేది లేదు
- జిల్లా అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 27, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెం జిల్లా అధికారులపై ఫైర్ అయ్యారు. కొత్తగూడెం జిల్లా పర్యటనకు బుధవారం వచ్చిన ఆయన అప్పటికప్పుడు పలు శాఖల అధికారులతో చుంచుపల్లి లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై వేటు తప్పదని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందడంలో, అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. పలు శాఖల అధికారులపై ఫిర్యాదులొస్తున్నాయని, అవి పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... సీఎస్ఆర్ ద్వారా వచ్చే నిధులు నిర్వీర్యం అవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, వాటిని మంచి పనులకు వినియోగించాలని లేకపోతే శాఖపరమైన చర్యలుంటాయని సీపీవోను హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో జరిగే రోడ్డు అభివృద్ధి పనులకు అటవీ శాఖ నుంచి అవసరమైన అనుమతులను ఆలస్యం లేకుండా పొంది పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఈఈలకు సూచించారు. గ్రామాల్లో పనిచేసే పంచాయతీ సెక్రటరీలు నివాసం ఓ చోట విధులు మరో చోట నిర్వహిస్తుండటంతో ఆయా గ్రామాల్లో వారికి పట్టు ఉండటం లేదని, వెంటనే ఆయా గ్రామాల సెక్రటరీలు వారు పనిచేస్తున్న గ్రామాలకు నివాసం మారాలని సూచించారు. వారిపై డీపీవో పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో వీధిలైట్లు, మంచినీరు, ఇతరత్రా సమస్యలేవీ లేకుండా చూడాలన్నారు. అలాగే జిల్లాలోని పలు మండలాల్లో ఎమ్మార్వోలపై వరుస ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ఎమ్మార్వోలను పర్యవేక్షించే బాధ్యత ఆర్ డీవోలదేనని సూచించారు. వారి పనితీరు ఎప్పటికప్పుడు తనకు అప్ డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. వాటి ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటానని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో మెరుగైన పనితీరు కోసం ఒక్కరికే రూ. 50 లక్షలు ఆపై టెండర్లు ఇవ్వాలన్నారు. తద్వారా అతనిపై ఒత్తిడి పెంచి పనిని త్వరగా పూర్తి చేయించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆర్ డ బ్ల్యూఎస్ అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఆకస్మిక తనిఖీ చేస్తానని నిర్లక్ష్యం గమనిస్తే తక్షణమే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. పరిపాలన సజావుగా సాగేందుకు లోకల్ బాడీస్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని విధులు నిర్వర్తించాలన్నారు.



## ప్రజాపాలన విజయోత్సవాల ఏర్పాట్లు ముమ్మరం చేయాలి

### : కలెక్టర్ దివాకర టీ.ఎస్



**ములుగు, మహా:** జిల్లా కేంద్రం లోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్లో నవంబర్ 29 న ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్స వాల కార్యక్రమం నిర్వహణపై అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేంద,ర్ జి, సంపత్ రావు లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 29న రాష్ట్రం నుంచి ప్రజా ప్రభుత్వం పిలిచింది పేరుతో అంతడుపుల నాగరాజు సారథ్యంలో ములుగు జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు. 29 న జిల్లా కేంద్రం లోనీ డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీ గా ఎర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణినీ, ఎం అండ్ హెచ్ ఓ ఎన్. గోపాల్ రావు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ప్రకాష్, డి డబ్ల్యు ఓ శిరీష, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, డి పి ఆర్ ఓ రఫీక్, ములుగు ఎమ్మార్వో విజయభాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్ర్రాల వద్ద దళారులు దోచుకుంటున్నారు



**చర్ల, నవంబర్ 27, మహా:** చర్ల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరకుండా దళారులు రైతుల వద్ద వారి పేదరికం ఆసరా చేసుకుని ధాన్యం కొనుగోలు చేసి సరిహద్దు రాష్ట్రాలకు తరలించి అధిక మొత్తంలో సొమ్ము చేసుకుంటున్నారని ఏఐటిఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే వచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు శంకుస్థాపన చేసి క్వింటా బీపీటీ సాంబ ఒడ్లు 2360 రూపాయలకు కొనుగోలు చేయాలని చెప్పి వెళ్లారని, చర్ల మండలంలో మధ్య దళారులు మాత్రం కింటా వడ్లను 1525 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం శూన్యం అని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినా ఒక్కబస్తా కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు రానివ్వకుండా మధ్యలోనే దళారులు రైతుల వద్ద నుండి ముందుగానే కొనుగోలు చేసి సరిహద్దు రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని పేర్కొనారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముయ్యన్న స్వరూప్, దుబ్బరాజు, చెన్నయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల సంక్షేమమే పోలీసుల లక్ష్యం



**గుండాల, నవంబర్ 27, మహా:** ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న ఆదివాసుల సంక్షేమమే పోలీసుల ప్రధాన లక్ష్యమని ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను అన్నారు. గుండాల మండలం శెట్టిపల్లి గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కొమరారం పోలీస్ వారి ఆధ్వర్యంలో గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో శెట్టిపల్లిలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గ్రామంలోని వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్యాన్ని అందించారు. ఈ వైద్య శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో కొత్త వ్యక్తులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలని, నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, ఎస్సై సోమేశ్వర్ గుండాల, డాక్టర్ మనీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించిన ఉద్యమకారుల పాదయాత్ర



**నేలకొండపల్లి, నవంబర్ 27 మహా:** తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని చేపట్టిన పాదయాత్ర ఖమ్మం జిల్లాలోకి ప్రవేశించింది. ఈ నెల 24 న సూర్యాపేట జిల్లా నుంచి ప్రారంభమైన పాదయాత్ర బుధవారం ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండలంలోని ప్రవేశించింది. జిల్లా సరిహద్దు వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మరికంటి రేణుబాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. భద్రాచలం వరకు పాదయాత్ర నిర్వహించి రాములోరి వద్దకు చేరి వినతి పత్రం అందించనున్నారు. పాదయాత్ర బృందం ప్రతినిధి ఎస్. అంజిరెడ్డి మాట్లాడారు. ఉద్యమకారులను గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఉద్యమకారునికి 250 గజాల స్థలం ఇస్తూ ఇంటిని నిర్మించాలని కోరారు. ఉద్యమకారులకు సముచిత రీతిలో పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర చేస్తున్నవారిలో సోమయ్య, శ్రీనివాసరావు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను కాపాడండి



**ఖమ్మం, నవంబర్ 27, మహా:** ఖమ్మంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్తులను కాపాడాలని కోరుతూ టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడును తెలంగాణ టీడీపీ ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ ప్రతినిధుల బృందం కలిశారు. బుధవారం హైదారాబాద్ లో తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ ని మర్యాద పూర్వకంగా కలిసి, ఖమ్మం పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన స్థలాన్ని గత ప్రభుత్వ హయంలో వందల కోట్ల రూపాయలు విలువ చేసే విలువైన స్థలాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని వివరించారు. సానుకూలంగా స్పందించిన తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్తానని, త్వరలోనే దేవస్థానం పాలకమండలి తరుపున రాష్ట్ర చీప్ సెక్రటరికి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శికి, ఖమ్మం కలెక్టర్ కు ఉత్తరాలు వ్రాయడం ద్వారా వివరణ కోరతామని హామీ ఇచ్చారు. టీటీడీ ఆస్తులు కాపాడటానికి పోరాటం చేస్తున్న గొల్లపూడి రామారావు, నేరేళ్ళ శ్రీనివాస్, తాళ్లూరి దిలీప్ చౌదరి, పసుపులేటి శ్రీనివాస్ బృందాన్ని టీటీడీ చైర్మన్ అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కల్లూరు, నవంబర్ 27, మహా:** కల్లూరు మండలంలోని కొర్లగూడెం గ్రామంలో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, పేరువంచ గోకవరం గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, తల్లాడలో జెన్నింగ్ మిల్లును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సంబంధిత కొనుగోలు కేంద్రాల అధికారులతో మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా ఎప్పటికప్పుడు త్వరగా కొనుగోళ్లు పూర్తి చేసి, చెల్లింపులు కూడా వెనువెంటనే జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మార్కెటింగ్, వ్యవసాయ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 27, మహా:** రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకే ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాలు, మండల కేంద్రాల పరిధిలో రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే మద్దతు ధరతో పాటు బోనస్ కూడా అధికంగా లభిస్తుంది తెలిపారు. రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యంలో చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తామని, ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

## తేమశాతం 17 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి



**ములుగు, మహా:** ములుగు జిల్లా రైతులు ఖరీఫ్ 202425 సీజన్ లో పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించే సందర్భంలో 17% తేమ కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఒక ప్రకటనలో కోరారు. తప్పనిసరిగా శుభ్రం చేసి, తూర్పార పట్టి, ఎండబెట్టలని ఆదేశించారు. ఎఫ్ఏక్యూ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేటట్లు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు కేంద్రాలకు పంపించిన ధాన్యాన్ని తూకం వేయించి కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు అప్పగించవలసిన బాధ్యత రైతులపై ఉందని తెలిపారు. ఒకవేళ తూకం విషయంలో కొనుగోలు కేంద్రాలలో, రైస్ మిల్లులలో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే లేదా తూకములో కోత విధిస్తే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 9347416178 కు ఫోన్ చేసి సమస్యలు తెలుపాలన్నారు.

## రోడ్డు అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి



**ఖమ్మం, నవంబర్ 27, మహా:** రోడ్డు అభివృద్ధి పనులను పూర్తిగా నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించి ముత్యాల గూడెం, చేగొమ్మ, జీళ్లచెరువు గ్రామాల్లో చేపట్టిన సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలని, పది కాలాల పాటు ఉండేలా పకడ్బందీగా పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే అన్నివర్గాల కార్మికుల సంక్షేమం



**ఖమ్మం సిటీ, నవంబర్ 27, మహా:** కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం సాధ్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని గోపాలపురం మామిడితోటలో ఐఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా, అధ్యక్షుడు సీహెచ్. విప్లవ్ కుమార్ ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని, అలాగే కార్మికులకు కూడా తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి, మరో ఇద్దరు జిల్లా మంత్రుల చొరవతో జిల్లా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పక్షాన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎ. నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిజ్జల రామకృష్ణ రెడ్డి, ఆటో యూనియన్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బొల్లిని నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సైదులు, నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, పార్లమెంటు కమిటీ ప్రధాన కార్యదర్శి బొడ్డు సైదులు, నగర ప్రధాన కార్యదర్శి ఎ. ప్రభాకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుక్కల రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు పాష, జిల్లా కార్యదర్శి దేవా, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దల నగేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాయుడు, నగర ఉపాధ్యక్షుడు జానీ తదితరులు పాల్గొన్నారు.

## 29న జరిగే దీక్షాదివస్ ను జయప్రదం చేయండి




**కల్లూరు, నవంబర్ 27, మహా:** కేటీఆర్ పిలుపు మేరకు ఈ నెల 29న జిల్లా కేంద్రంలో చేపట్టే దీక్ష దివాస్ కార్యక్రమానికి సత్తుపల్లి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. బుధవారం కల్లూరులో జరిగిన బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోవు రోజుల్లో రాష్ట్రంలో మళ్ళీ కేసీఆర్, కేటీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకోవడం, బలపర్చడం తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్, సీనియర్ నాయకులు డా.లక్కినేని రఘు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కాటం నేని వెంకటేశ్వరరావు, కల్లూరు, పోచారం సొసైటీ చైర్మన్లు బోబోలు లక్ష్మణరావు, చావా వెంకటేశ్వరరావు, మాజీ సొసైటీ చైర్మన్ పెద్ద బోయిన మల్లేశ్వర రావు, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, నాయకులు దేవరపల్లి భాస్కర్ రావు, మైనార్టీ నాయకులు సయ్యద్ అలీ, మేకల కృష్ణ, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, కొరకొప్పు ప్రసాద్, మైనార్టీ నాయకులు సయ్యద్ రావుఫ్, గుర్రం శ్రీనివాసరావు, సరాబు వెంకటేశ్వర రావు, పూసునూరి శ్రీనివాసరావు, సోషల్ మీడియా ప్రతినిధులు సీహెచ్ కిరణ్, ఇర్ఫాన్, మాజీ ప్రజా ప్రతినిధులు కట్టా అర్లప్ప, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కళ్యాణపు వెంకటేశ్వరరావు, గొల్లమందల ప్రసాద్, జర్పుల లీలావతి, పాలడుగు శంకర్ రావు, రామవరపు ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య సినిమా వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం సిటీ, నవంబర్ 27 , మహా:** ఇండియన్ పీపుల్స్ ఫిలిం ఫ్యాక్టరీ నిర్వహణలో నిర్మిస్తున్న దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ను ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర ముఖ్య అతిథులుగా విచ్చేసిన అంతే తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, జనగామ జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దే మల్లేష్ కురుమలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి జిల్లా నుండి కేవలం పది వేల రూపాయల పెట్టుబడి పెట్టే స్థోమత ఉన్న సబ్బండ వర్గాల ప్రజల నుండి 26 మందిని తీసుకొని దాదాపుగా వెయ్యి మందితో ఈ సినిమా నిర్మాణం చేపట్టడం ప్రపంచ సినీ చరిత్ర లోనే ఒక సంచలనం అని అన్నారు. బల్దే మల్లేశం కురుమ మాట్లాడుతూ తెలంగాణ వీరుల చరిత్రలు ఇప్పటికైనా బయటికి రావాలని అన్నారు. జనగామ జిల్లాలో 26 మంది సహ నిర్మాతలతో కూడిన రెండవ వాల్ పోస్టర్ త్వరలోనే రిలీజ్ చేస్తున్నందుకు గర్వ పడుతున్నాం అని అన్నారు. ఖమ్మం జిల్లా దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ ఖమ్మం జిల్లా కేంద్రంలో రిలీజ్ కావడం ఖమ్మం జిల్లాకే గర్వకారణం అని అన్నారు. దొడ్డి కొమురయ్య సినిమా దర్శకుడు ఎం సేనాపతి మాట్లాడుతూ 1968లో తెలంగాణ తొలి తరం ఉద్యమం ఖమ్మంలో ప్రారంభం కావడం, ఆ ఉద్యమం కాస్త తెలంగాణ వ్యాప్తంగా రగులుకోవడం, ఆ తర్వాత పరిణామాలతో తెలంగాణ ఏర్పడడం మనందరి అదృష్టం, అలాంటి ఖమ్మం గడ్డ నుండి దొడ్డి కొమరయ్య సినిమా తొలి వాల్ పోస్టర్ రిలీజ్ కావడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని అన్నారు. అనంతరం మహనీయుల ఫోటోలతో ఖమ్మం కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తర్వాత జెడ్పీ హాల్లో ఖమ్మం జిల్లా నుండి సబ్బండ వర్గాల నుండి సహ నిర్మాతలుగా చేరిన 26 మందికి దొడ్డి కొమరయ్య సినిమా టీం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్, సక్రు నాయక్, మొలకలపల్లి లక్ష్మి చౌదరి, డాక్టర్ ఖిజరుల్లా, రాచమల్ల ఉమా యాదవ్, మామిడాల ఝాన్సీ, జిల్లా కన్వీనర్ దామల్ల జయ, ఆకారపు కృష్ణవేణి, పెద్దపాక విజయ్, గద్దల మరియా కుమారి, షేక్ జమీల్, షేక్ యాసిన్, అల్లాడి రాము, మందాడి సామ్రాజ్యం, షేక్ ఫక్రుద్దీన్, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



ములుగు, మహా: మల్లంపల్లిలోని ఆస్పత్రి స్థల పరిశీలనకు వచ్చిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని సందర్శించారు. కేంద్రంలోని రికార్డులు, మందుల నిల్వలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కువచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి సేవలందించాలని, బిపి, షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయాలని ఈ సందర్భంగా వైద్యాధికారి గోపాల్ రావు సిబ్బందికి సూచించారు. అన్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో 100 శాతం లక్ష్యాలను సాధించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలపరిశీలన

ములుగు జిల్లా ములుగు మండలం మల్లంపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు భూమిని పరిశీలన చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకులు, జిల్లా కలెక్టర్ దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి గోపాల్ రావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, గ్రామ కార్యదర్శి రాజులు గ్రామంలోని 1896 సర్వేనెం.లో 10 గుంటల భూమిని పరిశీలన చేసి ఆస్పత్రి నిర్మాణానికి మూడుకోట్ల రూపాయల అంచనాతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఎంఎల్ హెచ్ పి శ్రవణ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలి



**ఖమ్మం, నవంబర్ 27, మహా:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదివే విద్యార్థులు పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి ఆయన పాల్గొన్నారు. పాఠశాలలో సబ్జెక్టు టీచర్లు ఖాళీలు ఏర్పడ్డాయా, విద్యార్థుల హాజరు, పేరెంట్ టీచర్స్ మీటింగ్, నాలెడ్జ్ బుక్ లెట్, మిడ్ డే మిల్, సైన్స్ ఫెయిర్, న్యూట్రీ గార్డెన్, 10వ తరగతి పరీక్షలు, తదితర అంశాలపై మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో 10వ తరగతి పరీక్షలు చాలా కీలకమని, ఇక్కడ ఫెయిల్ అయిన విద్యార్థులు చదువు నిలిపి వేసే ప్రమాదం ఉందని, కావున వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. వారం రోజులలో బాగా చదివే పిల్లలు ఏ కేటగిరి, యావరేజ్ పిల్లలను బీ కేటగిరీ, ఫెయిల్ అవుతారు అనుకునే పిల్లలను సి కేటగిరీ గా విభజించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, పాఠశాలల హెడ్ మాస్టార్లు, ఎంఈఓలు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ధర్నా



**ఖమ్మం సిటీ, నవంబర్ 27, మహా:** బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా బుధవారం ఖమ్మంలో ధర్నా నిర్వహించారు. బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్, ఆల్ ఇండియా బీఎస్ఎన్ఎల్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్, బీఎస్ఎన్ఎల్ క్యాజువల్, కాంట్రాక్ట్ వర్కర్స్ పెడరేషన్స్ కో ఆర్డినేషన్ కమిటీ ధర్నాలో పాల్గొన్నారు. సందర్భంగా నాయకులు జి సాంబశివరావు మాట్లాడుతూ.. వేతన సవరణ, పెన్షన్ సవరణ తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జీ, 5జీ సేవలను వెంటనే ప్రారంభించాలన్నారు. వేతన వ్యయాన్ని తగ్గించే పేరుతో ఉద్యోగుల సంఖ్యను తగ్గించేందుకు బీఎస్ఎన్ఎల్ రెండవ వాలంటరీ రిటైర్మెంట్ స్కిమ్ అమలుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే అన్నారు. బీఎస్ఎన్ఎల్ ఏర్పడినప్పటి నుంచి, వీఆర్ఎస్ ద్వారా ఉద్యోగుల సంఖ్యను తగ్గించాలని మేనేజ్మెంట్, ప్రభుత్వం యొక్క నిరంతర ప్రణాళిక అని, ప్రారంభంలో రెండు సార్లు యూనియన్ల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా ప్రతిపాదనలను ఉపసంహరించుకోవలని వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ వీరాస్వామి, ఎం తిరుమల చార్యులు, సీసీఈఎల్ యూ, సీహెచ్ శ్రీనివాసరావు, టి శంకర్రావు, జీ రఘురాం, నాగేశ్వరావు, జిల్లా అధ్యక్షులు సునీల్, బ్రాంచి కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జన సభను జయప్రదం చేయండి

**మంగపేట, మహా:** డిసెంబర్ ఒకటో తేదీన జరిగే హలో మాల చలో హైదరాబాద్ సింహగర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కమలాపురం గ్రామ మాల కుల పెద్దలు గుళ్లగట్టు విజయరావు, గోలి రమణ, మనోహరావులు కోరారు. అనంతరం మాలల సింహగర్జన గోడ పత్రికను ఆవిష్కరించి గ్రామంలోని ప్రతి మాల గడప గడపకు తిరుగుతూ మాలల బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు , సభ్యులు మేడిపల్లి శశికుమార్, గోలి విజయశేఖర్, గద్దల సరేష్, తొగరు రమేష్, కర్రి లక్ష్మయ్య, గోలి నరేష్, మోతుకురి కాంతారావు, గారే సమ్మయ్య, వరక వసంత్, గద్దల తిరుపతి, , కప్పల ముత్యాలు, ముత్యం రాములు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యార్థులు ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

■ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు




**ఖమ్మం, నవంబర్ 27, మహా:** గురుకులాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మోనాబాద్, చేవెళ్ల రోడ్డులోని శ్రీ స్వామి నారాయణ గురుకులలో నిర్వహించిన "గురుకుల ఒలింపిక్స్ 2024"క్రీడా వేడుకలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వామి నారాయణ ట్రస్టు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా గురుకులాలు నిర్వహిస్తుందన్నారు. శ్రీ స్వామి నారాయణ ట్రస్ట్ దేశానికి ప్రపంచానికి విలువలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనుందిస్తున్నారని తెలిపారు. మానవాళికి దేశానికి తగినంత సేవ చేసే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. దేశ సౌభాగ్యం, భారతదేశం సాంప్రదాయాన్ని విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. ఖమ్మంలో ఇలాంటి విద్యాలయం ఉండాలని స్వామీజీని ఏర్పాటు చేయమని ప్రార్థించామని ఖమ్మంలో కూడా ఈ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం విద్యార్థులు చాలా మంది ఇక్కడ చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి వెళ్లే ప్రతి పౌరుడు తలెత్తుకొని భారతావని యొక్క సంస్కృతి సాంప్రదాయాలను చాటాలన్నారు. తెలంగాణ విద్యార్థులు చదువుల తోపాటు క్రీడలలో సత్తా చాటాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను చాటి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువులతోపాటు క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక,మానసిక అభివృద్ధికి దోహద పడతాయన్నారు. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని,సామాజిక సంబంధాలు బలపడతాయని పేర్కొన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆటలతో మనసుకు ఆనందాన్ని ఇస్తాయని, శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రీడలు ధైర్యాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు. సామరస్యం, సహకారం, స్నేహం వంటి విలువలను పెంపొందిస్తాయని వీటికి తోడు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పొరేట్ విద్యకుద్దీటుగా నూతన ఆధునిక సాంకేతిక పద్ధతులలో విద్యను అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని అమలకు పూనుకున్నట్లు పేర్కొన్నారు.

# రవాణా శాఖలో వసూళ్ల దందా

■ ఆ చెక్ పోస్ట్ లో ముడుపుల బాగోతాలెన్నో
■ ప్రతి లారీ టర్నేజ్ కి ఓ రేటు.?
■ పన్ను కట్టందే బండి కదలదు..
■ అడ్డగోలుగా దోచుకుంటున్న అధికారులు..



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 26, మహా:** జిల్లాలోని పాల్వంచ ఆర్టీఏ చెక్ పోస్ట్ అవినీతి అక్రమాలకు అడ్డాగా నిలుస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ చెక్ పోస్టు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయిందనేది బహిరంగ రహస్యంగా కనిపిస్తుంది. చేయి తడపనిదే.. ఇటుగా వాహనం వెళ్లే పరిస్థితి ఉండబోదు. అది అక్రమ రవాణా అయినా.. సక్రమ రవాణా అయినా వారికి ముడుపులు చెల్లించుకోవాల్సిందే. లేదంటే ఓవర్ లోడ్ అనో.. లేదా మరేదో కారణం చెప్పి వాహనాలను గంటల తరబడి నిలిపి వేసి ఇబ్బందులకు గురి చేస్తుంటారని, లేదా వాహనాన్ని సీజ్ చేస్తుంటారు. దీంతో వాహనదారులు సైతం ఎందుకొచ్చిన గొడవ రా బాబు అనుకుని అధికారుల చేయి తడిపి ముందుకు వెళుతుంటారు.

### ఆ చెక్ పోస్ట్ లో ముడుపుల బాగోతాలెన్నో

జిల్లాలో ప్రధానమైన చెక్ పోస్ట్ గా ఉన్న ఈ రవాణా తనిఖీ కేంద్రంలో క్రింది స్థాయి సిబ్బంది అవినీతికి అంతు పంతులు లేకుండా పోతుంది. ఖాళీగా వెళ్లే లారీ అయినా ఆటో అయినా రూ. 400 నుండి 500 వరకు, అదే అధిక లోడుతో వెళితే రూ. 600 లేదా రూ. 700 లేదా వెయ్యి రూపాయలు, ఇసుక లారీలు అయితే మరీ చెప్పనక్కర్లేదు లారీకి రూ. 700 నుంచి 1000 రూపాయలు వరకు అక్రమంగా వసూలుకు పాల్పడుతుండటం చెక్ పోస్టులో సిబ్బందికి, అధికారులకు కాసులు కురుస్తున్నాయనే చెప్పాలి. అక్రమ సరుకులు, మద్యం, ఇతరత్రా జీరో దందాకు సంబంధించిన వాహనాలను ఒక్కో వాహనానికి రేటు కట్టి మరీ వసూలు చేసి ఎంచక్కా వదిలేస్తున్న ఘటనలు చెక్ పోస్టులో నిత్యకృత్యంగా మారాయి. అక్రమ రవాణా వాహనాలకు క్షుణ్ణంగా తనిఖీ చేసి చర్యలు చేపట్టాల్సిన చెక్ పోస్ట్ అధికారులు ముడుపులకు ఆశపడి వాహనాల తనిఖీ చేయకుండానే వదిలిపెడుతున్నారు. వీరి నిర్లక్ష్యం వల్ల పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది. గోదావరి నది తీరం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా వందలాది లారీల జీరో వ్యాపారం ఈ చెక్ పోస్ట్‌లో పనిచేసే కొంత మంది అధికారులు దండిగా సొమ్ము చేసుకోవడం సర్వసాధారణంగా మారింది. మామూలుగా మామూళ్ల పర్వం అర్ధరాత్రి, అపరాత్రి మధ్యాహ్నం సాయంత్రం వేకువ జామున అనే కొలమానం కొలతలు ఉండవు ఇక్కడ. షిఫ్టు ఏదైనా పైసలు ఇవ్వందే వాహనం ముందుకు కదలదు అనేది బహిరంగ రహస్యమే అయినప్పటికీ జిల్లాస్థాయి అధికారులు ఈ చెక్ పోస్ట్ పై దృష్టి సారించకపోవడం కూడా పాల్వంచ చెక్ పోస్ట్ సిబ్బంది అవినీతికి అడ్డుకట్ట వెయ్యలేకపోతున్నారు. ఖాళీ వాహనాలను సైతం నిలుపుదల చేసి బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తున్న పర్వం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తుండటం ఇక్కడ షార మామూలుగా మారింది. వ్యాపారం ఏదైనా సరే ఆర్టీఏ అధికారులకు, సిబ్బందికి పట్టింపులు ఉండవు. కానీ ముడుపులు మాత్రం కచ్చితంగా సమర్పించుకోవాల్సి రావడం చెక్ పోస్ట్ అధికారుల పనితీరుకు అద్దం పడుతోందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. నెలకు లక్షలాది రూపాయలు ఆదాయం ఉన్న చెక్ పోస్ట్ లో అంతకుమించే అవినీతి సిబ్బంది జేబుల్లో చేరుతుందనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ జిల్లా స్థాయి అధికారులు తనిఖీలు చేసే ప్రత్యేక యంత్రాంగం కూడా చెక్ పోస్ట్ పై అంతగా దృష్టిసారించకపోవడం విశేషం. దీంతో సిబ్బంది అధికారుల అవినీతికి అంతూపంతూ లేకుండా దర్జాగా కొనసాగుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. అక్రమ మాఫియా వ్యాపారాలను అడ్డుకోవాల్సిన చెక్ పోస్ట్ సిబ్బంది సరిగా తనిఖీలు చేయకుండా అక్రమ వసూళ్లకు పెద్దపీట వేస్తున్నారని స్థానికులు సైతం ఆరోపిస్తున్నారు.

### నేనే రాజు.. నా రూల్స్ నా ఇష్టం..

నామ మాత్రం తనిఖీలు అనేది వట్టి మాట.. అసలు మా దగ్గర తనిఖీలే ఉండవు.. నా చెక్ పోస్ట్ కి నేనే రాజు.. నా రూల్స్ నా ఇష్టం.. నేను ఎంత చెబితే అంత అన్నట్లుగా వ్యవహరిస్తున్న ఆర్టీఏ అధికారులు చెక్‌పోస్టును అడ్డాగా మార్చుకొని చేతివాటం ప్రదర్శిస్తున్నారు. పైకం అందిస్తే చాలు ఏ వాహనమైనా దర్జాగా తరలిపోయే పరిస్థితి కొనసాగుతోంది. ఎందుకంటే.. పైసలిస్తే చాలు.. ఈ సరిహద్దు చెక్ పోస్టు మీదుగా ఎలాంటి వాహనమైన ఈజీగా ఎస్కేప్ కావొచ్చు. ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్న చందంగా చెక్ పోస్టు లో పరిస్థితి నెలకొంది. కొందరు ఉద్యోగుల అవినీతి వాటం వలన ఖజానాకు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చెక్‌పోస్టుపై దృష్టి సారించి ప్రక్షాళన చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

# కేంద్రమంత్రి గడ్కరీని కలిసిన ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం , నవంబర్ 27, మహా:** కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి బుధవారం కలిశారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉన్న ఎంపీ రఘురాం రెడ్డి.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ మిగతా ఎంపీలు మల్లు రవి, పోరిక బలరాం నాయక్, సురేష్ శెట్కర్, గడ్డం వంశీకృష్ణ తదితరులతో వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో.. కొనసాగుతున్న నేషనల్ హైవేల పనులను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీలు కోరారు. జాప్యం లేకుండా వేగవంతం చేయాలని విన్నవించారు. రాష్ట్ర పర్యటనకు రావాలని, ఇక్కడి హైవేల నిర్మాణ పురోగతిపై సమీక్షించాలని కోరారు.

### ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రాజెక్టులపై వివరణ

ఉభయ ఖమ్మం జిల్లాలకు సంబంధించిన పలు హైవేల అంశాలను కేంద్ర మంత్రి గడ్కరీకి ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి వివరించారు. ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో.. తల్లంపాడు, సోమవరం, చిట్ట గూడెం, రేచర్ల అలైన్మెంట్ గురించి, కోదాడఖమ్మం హైవే పనులపై మాట్లాడారు. ఖమ్మం విజయవాడ జాతీయ రహదారికి సంబంధించి.. వీ.వెంకటాయపాలెం గ్రామం నుంచి బ్రాహ్మణపల్లి వరకు ప్యాకేజీ 1 పై చర్చించారు. కొత్తగూడెంలో నూతన కలెక్టరేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, పట్టి పినపాక వద్ద కిన్నెరసానిపై రెండవ వంతెన నిర్మాణ అవసరం, కోదాడ జంక్షన్ నుంచి వరంగల్ క్రాస్ రోడ్ వరకు, భద్రాచలం పట్టణంలో సెంట్రల్ లైటింగ్ కావాలని కోరారు. ఎన్ హెచ్ 65 జగ్గయ్యపేట వయా వైరా నుంచి కొత్తగూడెం వరకు జాతీయ రహదారిగా ప్రకటన, అప్ గ్రేడేషన్ ప్రతిపాదనలపై ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎంపీలంతా.. కేంద్ర మంత్రి గాడ్కరీని శాలువాతో సత్కరించి..రాష్ట్ర పర్యటనకు రావాల్సిందిగా కోరారు.

# ప్రసవానికి వెళ్తే ప్రాణం తీశారు..!

■ పసికందుకు తల్లిని దూరం చేసిన వైద్యులు
■ రెండు రోజుల వైద్యం చేసి చేతులెత్తేసిన ఘనులు
■ బంధువుల ఆందోళనతో బేరానికి దిగిన సిబ్బంది
■ రూ. 10 లక్షలతో చేతులు దులుపుకునేందుకు యత్నం




**సత్తుపల్లి, నవంబర్ 27, మహా:** ప్రాణాలు కాపాడాల్సిన వైద్యులు కనికరం లేకుండా కసాయి వాడిలా ప్రాణాలు తోడేస్తున్నారు. ఆపద సమయంలో చేయూతనిచ్చి ప్రాణాలు నిలపాల్సిన డాక్టర్లు కాసుల కోసం కక్కుర్తి పడి వైద్య వృత్తికి కళంకం తీసుకొస్తున్నారు. ఠాగూర్ సినిమా మాదిరిగా అందనకాడికి డబ్బులు దోచుకోవటం.. ఆపై చేతులెత్తేయడం సర్వసాధారణంగా జరిగిపోతుంది. ఒకవేళ వారి తప్పులు బయటికి వస్తే మాత్రం నిస్సిగ్గుగా ప్రాధేయపడటమే కాకుండా పోయిన ప్రాణాలకు వెలగట్టి చేతుల దులుపుకుంటున్నారు. ప్రాణాలు తీసిన.. పశ్చాత్తాప పడిన ఎటువంటి కేసులు వారిపై పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ షరా మామూలుగా వారి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. బుధవారం ఖమ్మం జిల్లాలో చోటు చేసుకున్న ఓ సంఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రసవ వేదనతో బాధపడుతూ ఓ మహిళ ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయించగా ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యం కారణంగా ప్రసవం తర్వాత తల్లి ప్రాణాలు కోల్పోవాల్సి పరిస్థితి తలెత్తింది. చివరకు బంధువులు ఆందోళనకు దిగడంతో పది లక్షలతో బేరం కుదుర్చుకొని చేతులు దులుపుకునే పనిలో ఉన్నారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామానికి చెందిన పిల్లి స్నేహలత గత కొద్ది రోజుల క్రితం సత్తుపల్లి పట్టణ పరిధిలోని ప్రముఖ ఆసుపత్రిలో ప్రసవ వైద్య నిమిత్తం చేరింది. నిండు నెలలు కావడంతో ప్రసూతి వైద్యంలో పేరుగాంచిన ప్రముఖ వైద్యరాలు స్నేహలతకు వైద్యం అందించారు. ప్రసవించే సమయంలో తీవ్ర రక్తస్రావం జరగడంతో బిడ్డ క్షేమంగా పుట్టాడు.. తల్లి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. పరిస్థితి గమనించిన ప్రముఖ వైద్యురాలు హడావుడిగా స్నేహలతను ఖమ్మం తరలించాలని సూచించారు. పరిస్థితి అర్థం కాని తల్లిదండ్రులు, భర్త ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. ఖమ్మం పట్టణంలో అత్యవసర విభాగంలో రెండు రోజులపాటు వైద్య సేవలు అందించిన వైద్యులు తెల్లవారుజామున స్నేహలత మరణించినట్టు ధ్రువీకరించారు. పూర్తి ఆరోగ్యంతో ప్రసవించడానికి ఆసుపత్రిలో చేరిన తమ బిడ్డను వైద్యురాలు పొట్టన పెట్టుకుందని కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పరిస్థితిని అదుపు చేయడానికి ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్ బంధువులు లాలూచికి దిగారు. బాధ్యత కుటుంబంతో చర్చించి పురిటి వాసన పోనీ పసికందు తల్లి ప్రేమను రూ. 10 లక్షలకు కొనుగోలు చేశారు. ఈ వార్త తెలిసిన స్నేహలత అత్తింటి గ్రామస్తులు, పుట్టింటి గ్రామస్తులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

# దంపతులను హత్య చేసిన దుండగులు

**నేలకొండపల్లి, నవంబర్ 27, మహా:** మండల కేంద్రంలో బుధవారం దారుణం జరిగింది. దంపతులను హత్య చేసిన ఘటన చోటు చేసుకుంది. నేలకొండపల్లికి చెందిన ఎర్రా వెంకటరమణ(60), కృష్ణకుమారి (58)లు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు హైద్రాబాద్, కుమార్తె జగ్గయ్యపేటలో నివాసం ఉంటున్నారు. గత పది రోజుల క్రితం ఇరువురు మహిళలు ముసుగులు ధరించి ఇంటి అద్దె కోసం వచ్చారు. వారితో కలివిడిగా మాటలతో కలిసిపోయేలా నటించారు. ఇల్లు నచ్చింది.. అద్దెకు ఉంటామని కొంత అడ్వాన్స్ గా నగదు ఇచ్చారు. ఆరోజు వారితో కలిసి భోజనం కూడా చేశారు. ఆ తరువాత మంగళవారం అర్ధరాత్రి తిరిగి అదే మహిళలు ముసుగులు ధరించి అద్దెకు ఉండటానికి వచ్చినటుగా నటించారు. పక్కన ఉంటున్నవారు ముసుగు ఉండటంతో గుర్తించలేదు. తెల్లవారిన తరువాత కూడా ఉదయం 8 గంటల దాటినా ఇంట్లో నుంచి ఎవరూ బయటకు రాకపోవటంతో అనుమానం వచ్చి వెళ్లి చూడగా ఇరువురు విగత జీవులుగా పడి ఉన్నారు. అయితే దంపతులను దుండగులు గొంతు నులిమి చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులకు ఆనవాళ్లు చిక్కకుండా... అనుమానం రాకుండా ఇంటిచుట్టూ, ఇంట్లో మృతదేహాలపై కారం చల్లారు. పోలీసులు క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ ఆనవాళ్లను సేకరించారు. ఘటనా స్థలంకు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, కూసుమంచి, కారేపల్లి సీఐ లు సంజీవ్, తిరుపతిరెడ్డి లు చేరుకుని పరిశీలించారు. జిల్లాలో దంపతుల హత్యతో ఒక్కసారిగా జనం ఉలిక్కిపడ్డారు. కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భద్రాచలం మండలంగా ఏర్పాటు హర్షణీయం



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, నవంబర్ 27, మహా:** భద్రాచల పట్టణాన్ని మండలంగా ఏర్పాటు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడంపై టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం భద్రాచలం నియోజకవర్గం ఎంతో నష్టపోయిందని, ఆ తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లపాటు భద్రాచలాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచిందన్నారు. అభివృద్ధి విషయాన్ని పక్కన పెడితే ఒక గ్రామపంచాయతీగా ఉన్న భద్రాచలం పట్టణాన్ని మూడు పంచాయతీలుగా విభజిస్తూ జీవో విడుదల చేసి భద్రాచల పట్టణాన్ని ముక్కలుగా విభజించే ప్రయత్నం చేశారని, ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మూడు పంచాయతీల జీవోకు వ్యతిరేకంగా ఆ జీవో రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగా ఆయన కోర్టును సైతం ఆశ్రయించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాచలం నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, దానికి ఈ జీవో ఒక ఉదాహరణ అని అన్నారు. విడుదలైనటువంటి జీవోలో భద్రాచలాన్ని ఒకే మండలంగా, ఆ మండలంలో భద్రాచలం ఒకే గ్రామపంచాయతీగా ఉంచటం భద్రాచల ప్రజలందరూ ఎంతో ఆనందించ దగ్గ విషయమని పేర్కొన్నారు.

# అయ్యప్ప స్వామికి అవమానం



ఖమ్మం, నవంబర్27, మహా: ఆర్టీసీ ఖమ్మం డిపోలో పెంటయ్య అనే డ్రైవర్ అయ్యప్ప మాల ధారణ చేశారు. విధి నిర్వహణకు వచ్చిన ఆ స్వామిని బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని సెక్యూరిటీ వారు అన్నారు. తాను అయ్యప్ప మాలలో ఉన్నాను ఉదయం పీఠం వద్ద పూజ చేసుకుని వచ్చాను, బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం స్వాములకు అవమానంగా ఉంటుందని సదరు డ్రైవర్ బదులిచ్చారు. అయినా సెక్యూరిటీ వారు ఒత్తిడి చేయడంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశారు. అయ్యప్ప స్వామిని మద్యం సేవించారనే ఉద్దేశంతో బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయడం మత విశ్వాసాలను అపహాస్యం చేయడమే కాకుండా హిందూ ధర్మాన్ని అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తూ విధులకు వెళ్లారు. ఈ విషయంలో పలు హిందూ ధార్మిక సంఘాలు ఆందోళనకు సిద్ధమవుతున్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి



**ములుగు, మహా:** ఇసుక లారీ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన ములుగు ఘట్టమ సమీపంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలానికి చెందిన వనం రాజు (33) అనే వ్యక్తి గ్రామంలో ఎలక్ట్రీషన్ గా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం ఉదయం విద్యుత్ స్తంభాల తీగలను లాగే పని చేసేందుకు తన బైక్ పై ములుగుకు వస్తుండగా గట్టమ్మ శివారులోని పానేషా వద్దకు చేరుకోగానే హనుమకొండ నుంచి ఏటూరునాగారం వైపు ఇసుక లోడ్ కోసం వెళ్తున్న లారీ అతి వేగంగా వచ్చి బైక్ పై వెళ్తున్న రాజును వెనుక నుండి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజు తీవ్ర గాయాలపాలై అక్కడిక్కడే మృతిచెందాడు. సంఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య స్వప్న, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### - న్యాయం చేయాలని ఎన్ హెచ్ పై ధర్నా

ఇసుక లారీ ఢీకొట్టడంతో మృతి చెందిన రాజు కుటుంబ సభ్యులు బంధువులు బుధవారం ములుగు చేరుకొని ఆసుపత్రి ఎదుట, జాతీయ రహదారిపై ధర్నా చేశారు. భార్య స్వప్న, బంధువులతో కలిసి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులను శిక్షించాలని, రూ. 20 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. వీరికి సీపీఎం పార్టీ నాయకులు గఫూర్ పాష, ప్రవీణ్, రవీందర్, సద్దాం హుస్సేన్లు మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. దీంతో జాతీయ రహదారిపై సుమారు గంట పాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న ములుగు సీఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వరావు ధర్నా వద్దకు చేరుకొని మృతుని బంధువులకు నచ్చజెప్పి శాంతిపజేశారు. జరిగిన ప్రమాదంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా, మృతుని భార్య వనం స్వప్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వరావు తెలిపారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కాగా, ప్రమాదాలకు కారణమవుతున్న ఇసుక క్వారీలను రద్దుచేసి ఇసుక లారీలను నిలిపివేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రత్యేక శానిటైషన్ డ్రైవ్

**ఖమ్మం, నవంబర్ 27, మహా:** డిసెంబర్ 1 నుంచి 9 వరకు జరగనున్న ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా శానిటరీ సూపర్ వైజర్లతో బుధవారం మున్సిపల్ కమిషనర్ అగస్త్య సమావేశమై వివిధ శానిటేషన్ కార్యక్రమాలకు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో గార్బేజ్ వేస్ట్ పాయింట్లను గుర్తించి, వాటిని తొలగించి, ఆ ప్రదేశాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. 60 డివిజన్లలో రోడ్ల వెంబడి ఉన్న సీఎండీ వేస్ట్‌ను జేసీబీ యంత్రాలు లేదా మానవ వనరుల ద్వారా తొలగించి, శుభ్రత కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రతి వీధిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌ను అమలు చేయాలని, డెబ్రిస్ క్లీనింగ్ తర్వాత స్ట్రీట్ క్లీనింగ్, బుష్ క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. కాలువలలో నీరు నిలిచిపోకుండా శుభ్రం చేయడానికి మాన్‌పవర్ లేదా యంత్రాలను వినియోగించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చెప్పారు.

# బాల్య వివాహరహిత భద్రాద్రికై ప్రతిజ్ఞ పూనుదాం




**కొత్తగూడెం/పాల్వంచ, నవంబర్ 27, మహా:** బాల్య వివాహాలను నిర్మూలించాలంటే సామాజిక భాగస్వామ్యం ఎంతో కీలకమని, అందుకు అందరం కలిసి బాల్య వివాహాలను చేయము ప్రోత్సహించము అని ప్రతిజ్ఞ పూనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పిలుపునిచ్చారు. బుధవారం యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆలయన్స్ ఆధ్వర్యంలో స్థానిక కేజీబీవీ పాల్వంచ నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దేశ వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకై అన్ని జిల్లాల్లో ఒకేసారి ప్రతిజ్ఞ చేస్తున్నారని, ఇది బాలల యొక్క భవిష్యత్తుకు ఎంతో కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని, అనదిగా కొనసాగు తున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని బాల్య వివాహం అనేదే లేని సూర్యాపేటకై నిరంతరం శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐడీ సంస్థ కోఆర్డినేటర్ రాజేష్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, బాలల సంక్షేమ కమిటీ సభ్యులు సాదిక్ పాషా, అంబేద్కర్,జిల్లా సంక్షేమ అధికారిని లెనిన్, జీసీడీఓ అన్నామని, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, డిసిపిఓ హరి కుమారి, కేజీబీవీ ప్రత్యేక అధికారిని తులసి, సీనియర్ అడ్వకేట్ మెండు రాజమల్లు, ఏఐడీ కుటుంబరావు, శేఖర్, మోహన్, జ్యోతి, 1098 టీం, సఖి వన్ స్టాప్ సెంటర్ టీం, డిస్ట్రిక్ హబ్ టీం, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్లూరు ఎస్సైగా తోట నాగరాజు బాధ్యతలు స్వీకరణ



**కల్లూరు, నవంబర్ 27, మహా:** కల్లూరు నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా తోట నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై నాగరాజు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించి బదిలీపై కల్లూరుకు వచ్చారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు కల్లూరు ఎస్సైగా పనిచేసిన ఎస్కే షాకీర్ మహబూబాబాద్ బదిలీపై వెళ్లారు

# రాళ్లగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**చర్ల, నవంబర్ 27, మహా:** స్థానిక రాళ్ల గూడెం గ్రామంలో ప్రాథమిక వైద్య బృందం బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి అనంతరం సికిల్ సెల్ అనేమియా అనే వ్యాధి గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ వ్యాధి యొక్క లక్షణాలు కాళ్లు చేతులు వాపులు రావటం, జాయింట్ పెయిన్స్ రావటం, బాడీ పెయిన్స్ ఎక్కువగా ఉండటం జరుగుతుందని, ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి, తగిన పరీక్షలు చేయించుకొని ట్రీట్మెంట్ తీసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాలకృష్ణ (హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్,) శిరీష ( మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్), గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ఇన్ఫీ తీపి కబురు..

## 85 శాతం బోనస్.. నవంబర్ నెలతో చెల్లింపు..!

**మహా, బిజినెస్:** దేశీయ ఐటీ దిగ్గజం 'ఇన్ఫోసిస్'.. తన ఉద్యోగులకు తీపి కబురందించింది. అర్హులైన ఉద్యోగులకు సగటున 85 శాతం వర్క్ బేస్డ్ బోనస్ చెల్లించాలని నిర్ణయించింది. 202425 ఆర్థిక సంవత్సరం ద్వితీయ త్రైమాసికంలో మెరుగైన ఫలితాలు సాధించిన ఇన్ఫీ.. ఈ బోనస్ చెల్లించాలని నిర్ణయం తీసుకున్నది. నవంబర్ నెలతోపాటు ఈ బోనస్ చెల్లించనున్నది. బోనస్ చెల్లింపు విషయమై సంబంధిత ఉద్యోగులకు ఇన్ఫీ యాజమాన్యం ఈమెయిల్స్ పంపింది. ద్వితీయ త్రైమాసికంలో మెరుగైన వృద్ధి నమోదు చేయడంలో ఉద్యోగుల సహాయ సహకారాలు మరువలేనివని తెలిపింది. ఉద్యోగులు ఇదే నిబద్ధతనూ ముమ్ముందూ కొనసాగించాలని కోరింది. ఇన్ఫీ నిర్ణయంతో సంస్థ డెలివరీ, సేల్స్ యూనిట్లలో పని చేసే మిడ్, జూనియర్ లెవల్ ఉద్యోగులకు భారీగా లబ్ధి చేకూరుతుందని ఓ ఆంగ్ల దినపత్రిక వార్తా కథనం ప్రచురించింది. జూలైసెప్టెంబర్ త్రైమాసికంలో రూ.6,506 కోట్ల నికర లాభం గడించినట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. అలాగే 5.1 శాతం వృద్ధితో రూ.40,986 కోట్ల ఆదాయం సముపార్జించినట్లు తెలిపింది. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం వృద్ధి అంచనాలు కూడా 3.754.5 శాతంగా నమోదవుతుందని వెల్లడించింది. ఇన్ఫీ ఉద్యోగులను ఈ0 - ఈ2 క్యాటగిరీ, ఈ3ఈ6, ఈ7 అంత కంటే పెద్ద క్యాటగిరీలుగా విభజించారు. ఇన్ఫీ ఉద్యోగుల్లో ఫ్రెషర్లు, టెక్నికల్ లీడర్లు, మిడ్ లెవల్ ఉద్యోగులు, సీనియర్ లెవల్ ఉద్యోగులు ఉంటారు.




## డిసెంబర్‌లో 17 రోజులూ బ్యాంకులకు సెలవులే..

**మహా, బిజినెస్:** చరిత్ర కాల గర్భంలో మరో నాలుగు రోజుల్లో మరొక నెల కలిసిపోనున్నది. 2024లో డిసెంబర్ నెల ప్రారంభం కానున్నది. గతంతో పోలిస్తే బ్యాంకింగ్ లావాదేవీలన్నీ ఆన్ లైన్‌లోనే సాగినా కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా బ్యాంకు శాఖలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంటున్నది. ప్రస్తుతం ప్రతి క్షణం ఎంతో విలువైనది. కనుక బ్యాంకు శాఖకు వెళ్లాలని భావించే వారు తాము వెళ్లే రోజు బ్యాంకులు పని చేస్తున్నాయా..? లేదా..? అన్న విషయం తెలుసుకుంటే సరైన ప్లానింగ్ చేసుకోవచ్చు.. డిసెంబర్ నెలలో ఆదివారాలు, రెండో శనివారం, నాలుగో శనివారం, జాతీయ సెలవులు, ప్రాంతీయ సెలవులతో కలిపి 17 రోజులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. డిసెంబర్ నెలలో సెయింట్ ఫ్రాన్సిస్ షావియర్, పాతోగాన్ నెంజ్మింగా సంగ్మా, యూ సోసో థామ్ వర్ధంతి, గోవా విముక్తి దినోత్సవం, క్రిస్మస్ వేడుకలు, యూ కియాంగ్ నాంగ్ బాహ్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా బ్యాంకులు పని చేయవు.




**డిసెంబర్ నెలలో బ్యాంకుల సెలవులు ఎప్పుడెప్పుడంటే..?!**

డిసెంబర్ 1 - ఆదివారం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు) డిసెంబర్ 3 - మంగళవారం (సెయింట్ ఫ్రాన్సిస్ షావియర్ ఫీస్ట్ సందర్భంగా గోవాలో బ్యాంకులకు సెలవు). డిసెంబర్ 8 - ఆదివారం (దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు)

డిసెంబర్ 12 - గురువారం (నెంగ్మింజా సంగ్మా సందర్భంగా మేఘాలయలో బ్యాంకులకు సెలవు)

డిసెంబర్ 14 - రెండో శనివారం. డిసెంబర్ 15 - ఆదివారం. డిసెంబర్ 18 - గురువారం (యూ సోసో థామ్ వర్ధంతి సందర్భంగా మేఘాలయలో బ్యాంకులకు సెలవు). డిసెంబర్ 19 - శుక్రవారం (గోవా విముక్తి దినోత్సవం సందర్భంగా గోవాలో బ్యాంకులకు సెలవు) డిసెంబర్ 22 - ఆదివారం డిసెంబర్ 24 - మంగళవారం (క్రిస్మస్ వేడుకల సందర్భంగా మిజోరం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు). డిసెంబర్ 25 - బుధవారం (క్రిస్మస్ సందర్భంగా దేశవ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. డిసెంబర్ 26 - గురువారం (క్రిస్మస్ వేడుకల సందర్భంగా మిజోరం, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు). డిసెంబర్ 27 - శుక్రవారం (క్రిస్మస్ సెలవుల సందర్భంగా నాగాలాండ్ లో బ్యాంకులు పని చేయవు). డిసెంబర్ 28 - నాలుగో శనివారం డిసెంబర్ 29 - ఆదివారం డిసెంబర్ 30 - సోమవారం (యూ కియాంగ్ నాంగ్ బాహ్ సందర్భంగా మేఘాలయలో బ్యాంకులకు సెలవు డిసెంబర్ 31 - మంగళవారం (నూతన సంవత్సరంతోపాటు లోసూంగ్, నామ్ సూంగ్ సందర్భంగా మిజోరం, సిక్కిం రాష్ట్రాల్లో బ్యాంకులు పని చేయవు.

## భారీగా తగ్గిన బంగారం ధర

- 2 రోజుల్లో తులం రూ.2,400 డౌన్
- హైదరాబాద్‌లో రూ.77,240

హైదరాబాద్/న్యూఢిల్లీ, : దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పడుతున్నాయి. ఆ మధ్య ఆల్‌టైమ్ హై రికార్డులతో హోరెత్తించినా.. ఆ తర్వాత వరుసగా క్షీణించాయి. కానీ తిరిగి పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. ఇప్పుడు పతనం దిశగా సాగుతున్నాయి. ఈ క్రమంలోనే మంగళవారం హైదరాబాద్‌లో తులం 24 క్యారెట్ బంగారం ధర ఏకంగా రూ.1,310 పడిపోయింది. రూ.77,240 వద్ద స్థిరపడింది. సోమవారం కూడా రూ.1,090 కోల్పోయిన విషయం తెలిసిందే. ఇక 22 క్యారెట్ రేటు ఈ ఒక్కరోజే రూ.1,200 తగ్గి 10 గ్రాములు రూ.70,800 వద్ద నిలిచింది. అంతకుముందు రోజు రూ.1,000 పడిపోయింది. దేశ రాజధాని ఢిల్లీలో తులం పసిడి విలువ రూ.1,250 క్షీణించి రూ.78,150 పలుకుతున్నది. సోమవారం రూ.1,000 తగ్గిన సంగతి విదితమే. అలాగే కిలో వెండి ధర రూ.1,100 తగ్గి రూ.90,600లుగా ఉన్నది. మునుపటి రోజు రూ.1,600 పడిపోయింది. కరెన్సీ మార్కెట్‌లో డాలర్ బలోపేతం..గ్లోబల్ గోల్డ్ మార్కెట్‌ను షేక్ చేస్తున్నది.

### గిగా వర్కర్లు, వ్యక్తిగత అవసరాల కోసం

## ఓలా ఎలక్ట్రిక్ నాలుగు స్కూటర్లు..



ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్స్ తయారీ సంస్థ ఓల ఎలక్ట్రిక్ (Ola Electric) మార్కెట్లోకి గిగ్, ఎస్1 జడ్ శ్రేణిలో కొత్త స్కూటర్లను తీసుకొచ్చింది. గిగ్ శ్రేణిలో ఓలా గిగ్ (Ola Gig), ఓలా గిగ్+ (Ola Gig+) స్కూటర్లు ఉన్నాయి. ఓలా గిగ్ స్కూటర్ రూ.39,999 (ఎక్స్ షోరూమ్), ఓలా గిగ్ + స్కూటర్ రూ.49,999 (ఎక్స్ షోరూమ్) గా నిర్ణయించింది. ఇక ఎస్1 జడ్ శ్రేణిలో ఎస్2 జడ్, ఎస్1 జడ్+ స్కూటర్లు ఉన్నాయి. ఎస్1 జడ్ స్కూటర్ ధర రూ.59,999 (ఎక్స్ షోరూమ్), ఎస్1 జడ్+ స్కూటర్ ధర రూ.64,999 (ఎక్స్ షోరూమ్) లకు లభిస్తాయి. ఆసక్తి గల వారు రూ.499 చెల్లించి బుక్ చేసుకోవచ్చునని ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. వచ్చే ఏడాది ఏప్రిల్ నుంచి గిగ్ శ్రేణి స్కూటర్లు, మే నెల నుంచి ఎస్1 జడ్ శ్రేణి స్కూటర్ల డెలివరీ ప్రారంభం కానున్నాయి.

ఓలా గిగ్ స్కూటర్ ని గిగా వర్కర్ల కోసం ఓలా ఎలక్ట్రిక్ ఆవిష్కరించింది. తక్కువ దూరం ప్రయాణించడానికి వీలుగా ఈ స్కూటర్ డిజైన్ చేసింది. 1.5 కిలోవాట్ల రిమూవల్ బ్యాటరీతో వస్తున్న ఈ స్కూటర్.. సింగిల్ చార్జింగ్ తో 112 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 25 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. బీ2బీ కొనుగోళ్లకు, రెంటల్ అవసరాలకు అందుబాటులో ఉంటుంది.

దూర ప్రయాణాలు చేసే గిగ్ వర్కర్ల కోసం ఓలా గిగ్+ తీసుకొచ్చింది ఓలా ఎలక్ట్రిక్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీ ప్యాక్‌తో వస్తున్న ఈ స్కూటర్ సింగిల్ చార్జింగ్ తో 81 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 157 కి.మీ దూరం ప్రయాణించవచ్చు. ఈ స్కూటర్ కూడా బీ2బీ కొనుగోళ్ల కోసం, రెంటల్స్ కోసం అందుబాటులోకి తేనున్నది.

తక్కువ ధరకే పర్సనల్ అవసరాల కోసం డిజైన్ చేసిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీలతో వస్తున్నది. సింగిల్ బ్యాటరీతో 75 కి.మీ, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుందీ స్కూటర్. గరిష్టంగా గంటలకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఎల్సీడీ డిస్ ప్లే, ఫిజికల్ కీ కూడా ఉంటాయి.


పర్సనల్, వాణిజ్య వినియోగానికి రూపొందించిన స్కూటర్ ఓలా ఎస్1 జడ్+. 1.5 కిలోవాట్ల డ్యుయల్ బ్యాటరీతో వస్తున్నది. ఐడీసీ రేంజ్ 75 కి.మీ దూరం, రెండు బ్యాటరీలతో 146 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. గరిష్టంగా గంటకు 70 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. ఫిజికల్ కీ, ఎల్సీడీ డిస్ ప్లే కూడా ఉంటాయి.

ఇంటి అవసరాల కోసం ఓలా ఎలక్ట్రిక్ 'పవర్ పాడ్' తెచ్చింది. దీని సాయంతో ఓలా పోర్టబుల్ బ్యాటరీని ఇన్వర్టర్‌లా వినియోగించుకోవచ్చు. 1.5 కిలోవాట్ల బ్యాటరీ సాయంతో 5 ఎల్ఈడీ బల్బులు, మూడు సీలింగ్ ఫ్యాన్లు, ఒక టీవీ, ఒక మొబైల్ ఫోన్, ఒక వైఫై రూటర్ మూడు గంటలు వాడుకోవచ్చు.. విద్యుత్ సరఫరా కొరత ఉన్న వారికి ఉపయుక్తంగా ఉంటుందని ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. ఓలా ఎలక్ట్రిక్ పవర్ పాడ్ రూ.9,999లకు లభిస్తుంది.



# దేశం-విదేశం NATIONAL NEWS





## ఇస్రో శుక్రయాన్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) కీలకమైన మిషన్లు చేపట్టబోతున్నది. వీనస్‌తో పాటు గగన్‌యాన్, చంద్రయాన్-3 ప్రాజెక్టులకు సిద్ధమవుతున్నది. 2028లో ఇస్రో శుక్రయాన్ మిషన్ ప్రయోగించనుండగా.. ఈ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపిందని ఇస్రో డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ తెలిపారు. సింథటిక్ ఎపర్చర్ రాడార్, అల్ట్రావైలెట్ ఇమేజింగ్ సిస్టమ్ తదితర అత్యాధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శుక్రుడి వాతావరణంపై పరిశోధన జరుపనున్నది. దట్టమైన కార్బన్‌డయాక్సైడ్, సల్ఫ్యూరిక్ ఆమ్లం, క్రియాశీల అగ్నిపర్వతాలను గుర్తించడంతో పాటు గ్రహం భౌగోళిక కార్యకలాపాలను అంచనా వేయడం మిషన్ ముఖ్య లక్ష్యాల్లో ఒకటి. చంద్రయాన్-3 విజయం తర్వాత.. జపాన్‌తో కలిసి చంద్రయాన్-4 ఇస్రో చేపట్టనున్నది. ఈ ప్రాజెక్టులో చంద్రుడిపై మట్టి, రాతి నమూనాలను సేకరించి తిరిగి భూమిపైకి చేరుకునేలా ప్రయోగం చేపట్టబోతున్నది.ఈ మిషన్‌కు కేంద్రం ఆమోదం తెలిపితే.. 2030 నాటికి మిషన్‌ను నిర్వహించగలుగనున్నట్లు నీలేశ్ దేశాయ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మిషన్ శాస్త్రీయ ప్రాముఖ్యతను వివరించారు. మార్స్ ఆర్బిటర్ మిషన్ (మంగళ్‌యాన్) సాధించిన విజయాల ఆధారంగా ఇస్రో మార్స్ ప్రోగ్రామ్‌ను సైతం విస్తరిస్తున్నది. రాబోయే దశలో రెడ్ ప్లానెట్ చుట్టూ పరిభ్రమించడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నించనున్నట్లు పేర్కొన్నారు. మార్స్ మిషన్‌లో ఓ ఉపగ్రహాన్ని అంగారకుడి కక్ష్యలో ఉంచడంతో పాటు ఉపరితలంపై ల్యాండింగ్‌కు ప్రయత్నాలు చేస్తామన్నారు. ఆ గ్రహంపై మరింత లోతుగా అధ్యయనం చేస్తామన్నారు. అలాగే, గగన్‌యాన్‌లో కీలకమైన మైలురాయిని చేరుకునేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. తొలిసారిగా గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా ఆస్ట్రోనాట్స్‌ని అంతరిక్షంలోకి తీసుకువెళ్లనున్నది. రాబోయే రెండేళ్లలో మిషన్ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4ని భాగంగా వాతావరణ, సముద్రంపై పరిశోధనలను మెరుగుపరిచేందుకు కొత్త సెన్సార్లతు ఉపగ్రహాలను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇన్‌శాట్-4 సిరీస్‌లో భాగంగా ప్రయోగించనున్న కొత్త సెన్సార్లు, ఉపగ్రహాలపై చర్చలు జరుపుతున్నామన్నారు. ఇక తొలిసారిగా అంతరిక్ష కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రణాళికలకు సైతం కేంద్రం ఆమోదం తెలిపింది. ఇది ఐఎస్ఎస్ కంటే చిన్నగా ఉంటుంది. ఇస్రో స్పేస్ సెంటర్‌లో ఐదు మాడ్యూల్స్ ఉంటాయి. తొలి మాడ్యూల్ 2028లో ప్రారంభించనున్నారు. పూర్తి స్టేషన్ నిర్మాణం 2035 నాటికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.

## ఐఐటీ బాంబే విద్యార్థి డిజిటల్ అరెస్టు..

### అతని అకౌంట్ నుంచి 7 లక్షలు మాయం



**ముంబై:** ఐఐటీ ముంబై విద్యార్థి దారుణంగా మోసపోయాడు. అతని వద్ద నుంచి డిజిటల్ అరెస్టుతో రూ.7.29 లక్షలు కాజేశారు. ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నామని చెబుతూ ఓ వ్యక్తి అతన్ని బెదిరించాడు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల్లో డిజిటల్ అరెస్టులు ఎక్కువగా జరుగుతున్న విషయం తెలిసిందే. వివరాల్లోకి వెళ్తే.. ఈ ఏడాది జూలైలో ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి 25 ఏళ్ల స్టూడెంట్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ట్రాయ్ ఆఫీసు నుంచి కాల్ చేస్తున్నామని, మొబైల్ నెంబర్‌పై 17 ఫిర్యాదులు ఉన్నాయని అతను బెదిరించాడు. అయితే నెంబర్‌ను డీయాక్టివేట్ చేయకుండా ఉండేందుకు ..పోలీసుల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్ అవసరం ఉంటుందని ఆ ఉద్యోగి స్టూడెంట్‌కు చెప్పాడు.

## అదానీ అంశంపై దద్దరిల్లిన పార్లమెంట్

**మహా, ఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. భారత పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీపై అమెరికాలో నమోదైన అభియోగాల విషయమై చర్చ జరపాలంటూ ప్రతిపక్షాలు తీర్మానం ఇచ్చాయి. ఈ అంశంపై ఎట్టి పరిస్థితుల్లో చర్చ జరపాల్సిందేనంటూ వారు పట్టుబట్టాయి. ఈ క్రమంలో ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడింది. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ప్రారంభమైంది. ఈ సమయంలో కూడా విపక్షాలు వెనక్కి తగ్గలేదు. దీంతో లోక్‌సభ రేపటికి వాయిదా పడింది. ఇటు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో చేసేదేంలేక చైర్మన్ జగదీప్ ధన్ ఖర్ రాజ్యసభను వాయిదా వేశారు. దీంతో అదానీ అంశంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం స్పష్టమవుతుంది.



**మోదీ ప్రభుత్వమే అదానీని రక్షిస్తుంది - రాహుల్ గాంధీ**

ఈ సందర్భంగా పార్లమెంటు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు. చిన్న చిన్న ఆరోపణలు వస్తేనే వారిని అరెస్ట్ చేస్తారని, కానీ, రూ. వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిన అదానీని విషయంలో ప్రభుత్వం ఎందుకు సీరియస్ గా స్పందించడంలేదని ప్రశ్నించారు. అదానీని మోదీ ప్రభుత్వమే రక్షిస్తున్నదంటూ ఆయన ఆరోపించారు. అదానీని వెంటనే అరెస్ట్ చేయాలంటూ రాహుల్ డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

**కాంగ్రెస్ ది అనవసర రాద్ధాంతం - బీజేపీ**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ లబ్ధి కోసమే అదానీ వ్యవహారాన్ని కావాలనే రాద్ధాంతం చేస్తున్నారంటూ మండిపడింది. భారత్ గ్రోత్ స్టోరీని అడ్డుకునేందుకు అమెరికా ఇటువంటి ఆరోపణలు చేస్తుందంటూ బీజేపీ పేర్కొంది. ఇదిలా ఉంటే.. సౌర విద్యుత్ కాంట్రాక్టుల కోసం వివిధ రాజకీయ నాయకులు, బ్యూరోక్రాట్లకు అదానీ గ్రూప్ రూ. 2,200 కోట్లు లంచం ఇచ్చిందంటూ అభియోగాలు వచ్చిన తెలిసిందే. ఇందుకు సంబంధించి గౌతమ్ అదానీ, సాగర్ అదానీతోపాటు మరో ఆరుగురికి అమెరికా సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ నోటీసులు కూడా ఇచ్చింది. అమెరికన్ పెట్టుబడిదారులను మోసం చేసి సేకరించిన ఫండ్స్ తోనే లంచం ఇచ్చారంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ అంశంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రాజకీయ దుమారం రేగుతుంది. అదానీని అరెస్ట్ చేయాల్సిందేనంటూ విపక్షాలు పట్టుబడుతున్నాయి.

## ఐదుగురు వైద్య విద్యార్థులు దుర్మరణం

**యూపీ, మహా:** యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదురుగు వైద్య విద్యార్థులు దుర్మరణం చెందారు. విషయం తెలిసి విద్యార్థుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని కన్నౌజ్ లో మంగళవారం అర్ధరాత్రి ఆగ్రా లక్నో రహదారిపై వెళ్తున్న కారు అదుపు తప్పింది. ఈ క్రమంలో ఆ కారు డివైడర్ ను దాటి, అటు నుంచి వస్తున్న ఓ ట్రక్కను బలంగా ఢీ కొట్టింది. దీంతో ఆ కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు వైద్య విద్యార్థులు అక్కడిక్కడే మృతిచెందారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు సైఫాయి మెడికల్ కాలేజీకి చెందిన పీజీ విద్యార్థులుగా గుర్తించారు.



పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. లక్నోలో ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని చెబుతున్నారు.


## ఝాన్సీ హాస్పిటల్ అగ్నిప్రమాదం..

### మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తొలగింపు, ముగ్గురు సిబ్బందిపై వేటు

**మహా, ఝాన్సీ:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ ఆస్పత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో పది మంది శిశువులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఆ ఘటనపై ఆ రాష్ట్ర సర్కారు చర్యలు తీసుకున్నది. ఝాన్సీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర సింగ్ సెంగార్‌ను తొలగించారు. ఆ కాలేజీకి చెందిన మరో ముగ్గురు సిబ్బందిని సస్పెండ్ చేశారు. నవంబర్ 15వ తేదీ జరిగిన ప్రమాదానికి చెందిన నివేదికను నలుగురు సభ్యుల కమిటీ ఇచ్చింది. డిప్యూటీ సీఎం బ్రజేశ్ రాక్ ఈ చర్యలు తీసుకున్నారు. ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ బాధ్యతలు ఆయనే చూసుకుంటున్నారు. కమిటీ ఇచ్చిన రిపోర్టు ఆధారంగా మహారాణి లక్ష్మీ భాయ్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌ను



తొలగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వేటుకు గురైన ముగ్గురు సిబ్బందిలో.. ఓ చీఫ్ సూపరింటెండెంట్, జూనియర్ ఇంజినీర్, వార్డు నర్సు ఉన్నారు. ఎలక్ట్రికల్ ఇంజినీర్ సంజీత్ కుమార్, ఎన్ఐసీయూ వార్డు ఇంచార్జీ నర్సు సంధ్యా రాణి, చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ సునితా రాథోడ్‌పై వేటు వేశారు.



## బజరంగ్‌పై నిషేధం

**మహా, న్యూఢిల్లీ:** భారత స్టార్ రెజ్లర్ బజరంగ్ పునియా వేటు పడింది. డోపింగ్ పరీక్ష కోసం శాంపిల్స్ ఇవ్వని కారణంగా జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ(నాడా) మంగళవారం బజరంగ్‌పై నాలుగేండ్ల నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. జాతీయ జట్టు సెలెక్షన్స్ ట్రయల్స్ సందర్భంగా గత మార్చి 10న జరిపిన డోపింగ్ టెస్టుల కోసం శాంపిల్స్ ఇచ్చేందుకు పునియా నిరాకరించిన కారణంగా నాడా ఈ నిర్ణయానికి వచ్చింది. దీంతో ఇప్పటి నుంచి పునియా ఎలాంటి పోటీల్లో బరిలోకి దిగే అవకాశం లేదని నాడాకు చెందిన యాంటీ డిసిప్లీనరీ డోపింగ్ ప్యానెల్ (ఏడీడీపీ) పేర్కొంది.

## ICC ఈనెల 29న ఐసీసీ సమావేశం

### చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్‌పై చర్చ!

**మహా, దుబాయ్:** వచ్చే ఏడాది ఫిబ్రవరిమార్చిలో పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న చాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ విడుదలపై నెలకొన్న సందిగ్ధతను తొలిగించేందుకు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) శుక్రవారం సమావేశమవనుంది. వర్చువల్‌గా జరుగబోయే ఈ సమావేశంలో ప్రధానంగా షెడ్యూల్‌పైనే వాడివేడి చర్చ జరిగే అవకాశమున్నట్టు ఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. డిసెంబర్ 1న బీసీసీఐ కార్యదర్శి జై షా.. ఐసీసీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో అంతకు రెండు రోజుల ముందే ఈ మీటింగ్ నిర్వహించనుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

## టెస్టు బౌలర్లలో బుమ్రాకు టాప్ ర్యాంక్..



**మహా, న్యూఢిల్లీ:** ఐసీసీ తాజా ర్యాంకులను రిలీజ్ చేసింది. ఫాస్ట్ బౌలర్ బుమ్రా.. ఐసీసీ మెన్స్ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్ కొట్టేశాడు. నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులో.. బుమ్రా కీలకమైన 8 వికెట్లు తీసుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్‌లో ఇండియా 295 రన్స్ తేడాతో విజయం సాధించింది. అయితే బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో.. కగిసో రబడ, జోష్ హేజిల్‌వుడ్‌ను దాటేశాడు బుమ్రా. ఈ ఏడాది ఫిబ్రవరిలో.. ఇంగ్లండ్‌పై 9 వికెట్లు తీసి మెన్స్ బౌలింగ్‌లో టాప్ ర్యాంక్ సాధించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన సిరీస్‌లో కూడా మేటి ప్రదర్శన ఇచ్చాడు. అయితే రబడ అతన్ని ఓవర్‌టేక్ చేసినా.. మళ్లీ పెర్త్ మ్యాచ్‌తో బుమ్రా అగ్రస్థానానికి చేరుకున్నాడు. టెస్టు బౌలర్ల జాబితాలో మొహమ్మద్ సిరాజ్ ప్రస్తుతం 25వ స్థానంలో ఉన్నాడు.

టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో సెంచరీ హీరో జైస్వాల్ రెండో స్థానంలో నిలుచున్నాడు. పెర్త్ మ్యాచ్‌లో 161 రన్స్ స్కోర్ చేసిన అతను కీలకమైన పాయింట్లు సాధించి ర్యాంకును మెరుగుపరుచుకున్నాడు. జైస్వాల్ 825 పాయింట్లతో కెరీర్ బెస్ట్‌గా నిలిచాడు. రూట్ కన్నా 78 పాయింట్లు వెనుకబడి ఉన్నాడతను. పెర్త్ మ్యాచ్‌లో 89 రన్స్ స్కోర్ చేసిన ట్రావిస్ హెడ్ బ్యాటింగ్‌లో 10వ స్థానంలో నిలిచాడు. ఇక భారత సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. టెస్టుల్లో 30వ సెంచరీ చేసిన విషయం తెలిసిందే. అతను ఆ సెంచరీతో ర్యాంకింగ్స్‌లో 13వ స్థానానికి చేరుకున్నాడు. టెస్టు ఆల్‌రౌండర్లలో.. జడేజా, అశ్విన్.. టాప్ రెండు స్థానాల్లో ఉన్నారు. ఆసీస్‌తో తొలి టెస్టు ఆడకున్నా.. ఇద్దరూ తమ ర్యాంకులను కోల్పోలేదు.

## బెంగళూరును వీడిన మహ్మద్ సిరాజ్..


### భావోద్వేగానికి గురైన హైదరాబాదీ బౌలర్..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం సోమవారంతో ముగిసింది. చాలా వరకు జట్లు కొత్త వారిని తీసుకునేందుకు ఆసక్తి చూపించాయి. ఈ క్రమంలో పాత వారిని కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదు. హైదరాబాదీ స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను రాయల్ చాలెంజర్స్ బెంగళూరు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించలేదు. రైట్ టు మ్యాచ్ (RTM)ని సైతం ఉపయోగించుకునేందుకు ఇంట్రెస్ట్ చూపించలేదు. ఈ దాంతో ఏడేళ్ల అనంతరం మహ్మద్ సిరాజ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును వీడాల్సి వచ్చింది. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ భావోద్వేగానికి గురయ్యాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌ని పెట్టాడు. ఈ సందర్భంగా తన మనసులోని భావాలను వ్యక్తం చేశాడు. ఆర్‌సీబీ తన హృదయానికి దగ్గరైందని.. ఈ ప్రయాణం ఓ అసాధారణ అనుభవం కంటే తక్కువ కాదని పేర్కొన్నాడు. తాను తొలిసారిగా ఆర్‌సీబీ జెర్సీని ధరించిన రోజు.. తాము ఇంత దగ్గరవుతామని ఎప్పుడూ అనుకోలేదని.. ఆర్సీబీ జెర్సీ ధరించి వేసిన మొదటి బంతి, తీసిన ప్రతి వికెట్, ఆడిన ప్రతి మ్యాచ్, మీతో గడిపిన ప్రతిక్షణం, ఈ ప్రయాణం అసాధారణ అనుభవం కంటే తక్కువ కాదు.. ఇందులో హెచ్చుతగ్గులున్నాయి కానీ.. ఒక విషయం స్థిరంగా ఉందని.. అది తిరుగులేని మద్దతు అంటూ స్పందించాడు.

ఐపీఎల్ మెగా వేలానికి ముందు సిరాజ్‌ను ఆర్‌సీబీ రిలీజ్ చేసింది. ఆర్‌సీబీ కేవలం ముగ్గురు ఆటగాళ్లనే రిటైన్ చేసుకొని.. మిగతా వారందరినీ రిలీజ్ చేసింది. ఇందులో విరాట్ కోహ్లీని రూ.21కోట్లకు, రజత్ పటీదార్ రూ.11కోట్లు, యశ్ దయాల్ రూ.4కోట్లకు అట్టిపెట్టుకున్నది. సిరాజ్ రూ.2కోట్ల బేస్ ప్రైస్‌తో వేలానికి రాగా.. గుజరాత్ టైటాన్స్ రూ.12.25కోట్ల కొనుగోలు చేసింది. ఆర్‌సీబీ తరఫున సిరాజ్ 87 మ్యాచులు ఆడి.. 83 వికెట్లు తీశాడు. మొదట సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించిన సిరాజ్.. 2018లో ఆర్‌సీబీ తరఫున ఎంట్రీ ఇచ్చాడు. గత సీజన్‌లో 14 మ్యాచుల్లో 15 వికెట్లు పడగొట్టాడు.

## స్వదేశానికి గంభీర్




**మహా, పెర్త్:** టీమ్ఇండియా హెడ్‌కోచ్ గౌతం గంభీర్ మంగళవారం స్వదేశానికి తిరిగొచ్చాడు. వ్యక్తిగత కారణాలతో అతడు ఢిల్లీకి వచ్చినట్టు బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. 'గంభీర్ మంగళవారం ఉదయమే వ్యక్తిగత కారణాలతో భారత్‌కు బయలుదేరాడు. డిసెంబర్ 6 నుంచి అడిలైడ్ వేదికగా జరుగబోయే రెండో టెస్టు కల్లా అతడు జట్టుతో కలుస్తాడు' అని బీసీసీఐ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. అడిలైడ్ టెస్ట్ కంటే ముందు భారత జట్టు ప్రైమ్ మినిస్టర్ లెవన్‌తో రెండు రోజుల మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌కు గంభీర్ అందుబాటులో ఉండడు. అంతకంటే ముందు ఆస్ట్రేలియా ప్రధాని అంథోని అల్బనీస్ బుధవారం భారత జట్టుకు విందు ఇవ్వనున్నారు.

## 28 బంతుల్లో సెంచరీ.. ఉర్విల్ పటేల్ రికార్డు

**మహా, ఇండోర్:** గుజరాత్ వికెట్ కీపర్ ఉర్విల్ పటేల్.. టీ20ల్లో కొత్త రికార్డు క్రియేట్ చేశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అతి వేగంగా సెంచరీ కొట్టాడు. త్రిపురతో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 28 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. ఏలిస్టు క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ కొట్టిన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. టీ20ల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత క్రికెటర్లలో రెండవ వ్యక్తిగా నిలిచాడు. గతంలో రిషబ్ పంత్ దేశవాళీ టీ20 క్రికెట్‌లో ఫాస్ట్‌గా సెంచరీ చేశాడు. 2018లో సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హిమాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను సెంచరీ సాధించాడు.



ఇప్పటి వరకు టీ20 క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ 27 బంతుల్లో నమోదు అయ్యింది. ఇస్టోనియాకు చెందిన సాహిల్ చౌహాన్.. 27 బంతుల్లో సైప్రస్‌పై స్కోర్ చేశాడు. ఉర్విల్ పటేల్ తన ఇన్నింగ్స్‌లో నాలుగు ఫోర్లు, 12 సిక్సర్లు కొట్టాడు. 35 బంతుల్లో 113 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. కేవలం 10.2 బంతుల్లోనే గుజరాత్ చేజింగ్‌ను పూర్తి చేసింది. రెండు రోజుల క్రితం జరిగిన ఐపీఎల్ వేలంలో ఉర్విల్ పటేల్‌ను ఎవరూ కొనుగోలు చేయలేదు. గత ఏడాది కూడా ఉర్విల్ ఓ సెంచరీ చేశాడు. విజయ్ హజారే ట్రోఫీ లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు.



# సినిమా వార్తలు | MOVIE NEWS





## వివాహం చేసుకున్న సినిమా నటుడు సబ్బరాజు

సినిమా, మహా: సినిమా హీరోలు, నటీనటులు పెళ్లి బాట పడుతున్నారు. వరుసగా పెళ్లి చేసుకుంటున్నారు. అక్కినేని అఖిల్ తన వివాహానికి సంబంధించి శుభవార్త చెప్పారు. తాను ఓ ఇంటివాడిని కాబోతున్నానని, జైనబ్ రవ్జీ అనే యువతితో నిశ్చితార్థమైపోయినట్లు ప్రకటించాడు. ఇందుకు సంబంధించి ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. తాజాగా మరో ప్రముఖ నటుడు సుబ్బరాజు కూడా గుడ్ న్యూస్ చెప్పారు. అతను కూడా వివాహ బంధంలోకి అడుగుపెట్టాడు. ఈ మేరకు సుబ్బరాజు తన ఇన్ స్టా అకౌంట్ లో పెళ్లి కూతురుతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేశాడు. ఈ విషయం తెలిసి సినీ ప్రముఖులు, మిగతా నటీనటులు, ప్రేక్షకులు, అభిమానులు సుబ్బరాజుకు కంగ్రాట్స్ చెబుతున్నారు. సుబ్బరాజుకు సినిమా రంగంలో మంచి గుర్తింపు ఉంది. తెలుగు సినిమాలతోపాటు పలు భాషల్లో కూడా ఆయన నటించారు. ముఖ్యంగా విలన్ పాత్రల్లో నటించి ప్రేక్షక హృదయాలను గెలుచుకున్నారు. సుబ్బరాజు ఏ సినిమాలో నటించినా తనదైన శైలిలో నటిస్తూ అందరినీ మెప్పిస్తుంటారు.




## పుష్ప-2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు పవన్ కల్యాణ్..?

**సినిమా, మహా:** క్రేజీ డైరెక్టర్ సుకుమా దర్శకత్వంలో ప్రముఖ హీరో అల్లు అర్జున్ హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న పుష్ప2 ది రూల్ మూవీ డిసెబంర్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఇందుకు సంబంధించి ఆ మూవీ టీమ్ ఏర్పాట్లు చేస్తుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమాను విడుదల చేయనున్నారు. అందులో భాగంగా సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ను ఇప్పటికే మొదలుపెట్టారు. రాజమండ్రిలో కూడా పుష్ప ప్రీ రిలీజ్ ఈవెంట్ ను అట్టహాసంగా నిర్వహించేందుకు చిత్ర బృందం రెడీ అవుతుందంటా. ఈ ఈవెంట్ కు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరవుతున్నారంటా. దీనికి సంబంధించి మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఇన్ సైడ్ టాక్. అయితే, గత కొంతకాలంగా పవన్ కల్యాణ్, అల్లు అర్జున్ అభిమానుల మధ్య సోషల్ మీడియాలో రాజుకున్న గొడవ దీనితో సద్దుమణుగనున్నదని టాక్ వినిపిస్తోంది.

## కాబోయే భర్త ఫొటోను షేర్ చేసిన కీర్తి సురేష్

**మహా, సినిమా:** సినిమా, మహా: ప్రముఖ నటి కీర్తి సురేష్ సోషల్ మీడియాలో తాజాగా ఓ పోస్ట్ పెట్టింది. తనకు కాబోయే భర్త ఫొటోను అందులో షేర్ చేసింది. 'మా 15 బంధం ఇంకా కొనసాగుతూనే ఉంటుంది' అంటూ కాబోయే భర్త ఆంటోనీతో కలిసి దిగిన ఓ ఫొటోను కీర్తి సురేష్ షేర్ చేసింది. అయితే, ఆ ఫొటోలో వారిద్దరు కలిసి ఫెస్టివల్ సందర్భంగా క్రాకర్స్ కాలుస్తున్నట్లుగా కనిపిస్తుంది. ఈ విషయం తెలిసి కీర్తి అభిమానులు, సినిమా ప్రముఖులు ఆమెకు నెట్టింటా బెస్ట్ విషెస్ తెలియజేస్తున్నారు. అయితే, ఆంటోని దుబాయ్ కు చెందిన వ్యాపారవేత్త అని, చిన్ననాటి స్నేహితుడని తెలిసింది. కీర్తి సురేష్ ఫ్యామిలీకి కూడా ఆంటోని బాగా తెలిసినవాడేనని కూడా సమాచారం. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో కీర్తి ఆంటోని పెళ్లిచేసుకోబోతున్నారు.




## శ్రీగాంధారిగా హన్సిక..

### థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

దేశముదురు సినిమాతో ఎంట్రీలోనే సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది హన్సికా మోత్వానీ . ఆ తర్వాత తెలుగులో లీడింగ్ స్టార్ హీరోలతో నటించి సూపర్ ఫేం కొట్టేసింది. తెలుగు, తమిళ భాషల్లో కోట్లాదిమంది అభిమానులున్న ఈ భామ ఓ వైపు గ్లామరస్ పాత్రల్లో కనిపిస్తూనే.. మరోవైపు హర్రర్ సినిమాలు కూడా చేస్తుందని తెలిసిందే. ఈ భామ నటించిన హర్రర్ జోనర్ సినిమా శ్రీగాంధారి. ఆర్ కన్నన్ దర్శకత్వం వహించాడు. ఒక రాజు నిర్మించిన శతాబ్దాల నాటి గంధర్వ కోటలో ఉన్న రహస్యాలను ఎలా బయటకు తీసుకువచ్చారనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో హన్సిక హిందూ ట్రస్ట్ కమిటీకి హెడ్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, ట్రైలర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగులో లచ్చురం ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సరస్వతి డెవలపర్స్‌తో కలిసి రాజు నాయక్ రిలీజ్ చేస్తున్నారు. శ్రీగాంధారిలో మెట్రో శిరీష్, మయిల్ సామి, తలైవాసల్ విజయ్, ఆడుకాలం నరేన్, స్టంట్ సిల్వా, వినోదిని, పవన్, బ్రిగిడా సాగా, వడివేల్ మురుగన్, కలైరాణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com




# కామ్రేడ్ పోటు ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు

**సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి**

**అబ్దుల్లాపూర్మెట్, మహా నవంబర్ 27:** సీపీఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ విద్యార్థి నాయకుడు కామ్రేడ్ పోటు ప్రసాద్ బుధవారం మార్నింగ్ వాక్కు వెళ్లి.. గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకారం. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యాలయం వద్ద ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లులర్పించారు. అనంతరం సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రచారి మాట్లాడుతూ... కామ్రేడ్ ప్రసాద్ అకాల మరణం పార్టీకి తీరని లోటన్నారు. ఆయన అనేక ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొనేవారు అని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస విడిచే వరకు ఎర్రజెండా పక్షాన పోరాడిన వ్యక్తి ప్రసాద్ అని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాది రెడ్డి, రంగారెడ్డి జిల్లా సీపీఐ పార్టీ కౌన్సిల్ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరిసింగ్ నాయక్, ప్రసాద్, మధు, పుల్లయ్య, నిరంజన్, సైదులు, యాదగిరి, వినోద్ నాయక్, శ్రావణి, పార్వతి, నవీన్ పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో ముమ్మరంగా
# బీజేపీ సభ్యత్వ నమోదు



**నిర్మల్ మహా :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రభాగాన నిలిచిందని నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, భాజపా నాయకుడు వి.సత్యనారాయణగౌడ్ అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సోన్ మండలంలోని లోకల్ వెల్మల్, గాంధీనగర్, కడ్తాల్, కూచన్ పల్లి, సిద్దులకుంట, సోన్ గ్రామాలను సందర్శించి భాజపా నాయకులను, కార్యకర్తలను కలిశారు.సభ్యత నమోదుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పథంలోకి తీసుకెల్లుతున్నారని ప్రధాని నాయకత్వాన్ని,అంకిత భావాన్ని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీని నాలుగోసారి బలపరిచేందుకు స్థానిక సభ్యత్వ నమోదు ముమ్మరం చేసి అండగా నిలవాలన్నారు. బూత్ కు 200 కు పైగా సభ్యత్వాలు చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ,సర్పంచ్ స్థానాలను అత్యధిక సంఖ్యలో గెలిపించుకోవాలని, ఆ దిశగా కార్యకర్తలు నిర్విరామంగా కృషి చేయాలన్నారు.ఆయన వెంట జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్,భాజపా జిల్లా నాయకుడు మార గంగారెడ్డి, డాక్టర్ నరేష్ ,గడ్డం నరసయ్య మగ్గిడి నర్సారెడ్డి, మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్
# జన్మదిన వేడుకలు

**నిర్మల్, మహా :** ముధోల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణరావు పటేల్ 66వ జన్మదిన వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ 66వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని మాజీ సర్పంచ్ మండల అధ్యక్షుడు మమ్మాయి రమేష్, బీసీ సెల్ అధ్యక్షుడు జంగం రమేష్, టౌన్ అధ్యక్షుడు రాజేశ్వరి దేశముక్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం దేవేందర్, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం నిరుపేదలకు, యాచకులకు పండ్లు పంపిణీ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ జిల్లాలోని సోనాలను మండల కేంద్రంగా ప్రకటిస్తూ గజిట్ విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇన్చార్జి మంత్రి సీతక్క, బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ చిత్ర పటాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి ఆధ్వర్యంలో సోనాల మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు పాలాభిషేకం చేసారు. మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు .ఈ సందర్భంగా టీపీసీసీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల మాట్లాడుతూ నాడు సోనాల మండలం కోసం 80 రోజులు నిరాహార దీక్ష చేసి ప్రతి ఒక్కరు కొట్లాడి సోనాల మండల గెజిట్ ను సాధించారని సోనాల మండల ప్రజల కోరిక మేరకు కార్యాలయాలు ఏర్పాటుకై సీఎం రేవంత్ రెడ్డి సీతక్క గారు, ఆడే గజేందర్ గార్ల కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇది ఏ ఒక్కరి విజయం కాదని



సోనాల మండల ప్రజల విజయమని తెలియజేశారు. కార్యక్రమంలో సోనాల పట్టణ అధ్యక్షులు చెట్ల పెల్లి అనిల్ , బీసీ సెల్ అసెంబ్లీ అధ్యక్షులు భోజన్న,నల్ల విజయ భాస్కర్ రెడ్డి గాజుల పోతన్న , కసిరే పోతన్న,పోశెట్టి హరిసింగ్ గంగారెడ్డి,పవన్, బలిరాం , అంకుష్ , ముండే శ్రీధర్ , రాజేష్, శ్రీనివాస్,సుదర్శన్,అమృత రావు ,ప్రకాష్, తులసి రామ్ , మహిళా నాయకురాల్లు అనిత, రాధా, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త మండలాల ఏర్పాటుపై హర్షాతిరేకాలు

**ప్రభుత్వానికి ప్రజల జేజేలు.. భోరజ్, సాత్నాలలో సంబరాలు.. కంది శ్రీనివాస రెడ్డికి గ్రామస్తుల అభినందనలు**

**ప్రభుత్వానికి ప్రజల ధన్యవాదాలు.. నేతల ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు**

**ఆదిలాబాద్ మహా :** ఒక్క ప్రకటన ..ఎన్నాళ్లుగానో ఆశగా ఎదురు చూస్తున్న ఆ గ్రామస్తుల కు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందించిన నజరానా.. ఒకే ఒక్క గెజిట్ ..ఆ రెండు కొత్త మండలాల పరిధిలోకొచ్చే గ్రామాల ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే అసెట్. కొత్త మండలాల ఏర్పాటు కల దశాబ్ద కాలంగా ఊరిస్తున్నా..తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఆ క్రెడిట్రా ష్ట్రంలో కొత్తగా 32 మండలాలను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగానే రాష్ట్ర ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.నూతన మండలాల జాబితాలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల పరిధిలోని సొనాల , జైనథ్ మండల పరిధి లోకొచ్చే భోరజ్ ,సాత్నాల పేర్లు కూడా ఉండడంతో ఆయా కొత్త మండలాల పరిధిలోని గ్రామాల్లో సంబరాలు మిన్నంటాయి. భోరజ్ ,సాత్నాలలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆయా గ్రామాల బస్టాండ్ ల వద్దకు చేరుకొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.ప్రభుత్వం తీపి కబురు అందించిందని మిఠాయిలు తినిపించుకున్నారు.ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ చేస్తూ సీయం రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క,రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేసి గ్రామస్తులతో పాటు కాంగ్రెస్ నేతలు ఏఎన్ ఎన్ ,మహా పత్రికతో తమ స్పందన పంచుకున్నారు.




### ఇది ప్రజా ప్రభుత్వం

ఏ ప్రభుత్వ మైతే ప్రజలకు మంచి జరగాలని కోరుకుంటుందో అది ఖచ్చింగా ప్రజా ప్రభుత్వమే. మేము కొత్త మండలం కోసం ఎప్పటినుండో కలలు కంటున్నం . కాని ఎవరూ తీర్చలేదు. ఇది మా పదేండ్ల కల . ఇయ్యాల నెరవేరింది. మా కష్టాలు పట్టించుకునే ప్రభుత్వం రావడం మా అదృష్టం. మా మండలం మాకు ఏర్పడితే ఎంతో లాభముంటది.మండలం ఇచ్చినందుకు సీయం సార్ కు అందరికి కృతజ్ఞతలు. మాకు ఎల్లప్పుడు వెన్నంటే ఉంటే మా నాయకుడు కంది శ్రీనివాస రెడ్డి కి ధన్యవాదాలు. గ్రామస్తుడు



## ప్రతీ ఒక్కరు స్వాగతించదగ్గ
# గొప్ప నిర్ణయం

**అడ్డి భోజారెడ్డి ,డీసీసీబీ చైర్మన్**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదైతే కొత్త మండలాల ఏర్పాటు నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు విడుదల చేసిందో..ఇది ప్రతీ ఒక్కరు హర్షించి స్వాగతించదగ్గ ఓ గొప్ప నిర్ణయం . అంతేకాదుఒక సాహసోపేత నిర్ణయం కూడా. ఆర్థిక భారం పడుతుందని తెలిసి కూడా ప్రజల డిమాండ్ మేరకు ప్రభుత్వం పనిచేసుకుంటూ వెళ్లిపోతోంది. కాబట్టే దీన్ని ప్రజా పాలన అని మేమంటున్నాం. ప్రజలు కోరకున్న విధంగా ప్రజలకు మంచి జరిగే విధంగా పాలన చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఒక మంచి విజన్ తో ముందుకు వెళ్తున్నారు. ప్రజలందరు కూడా కాంగ్రెస్ పాలనను విశ్వసిస్తున్నారు. ఇప్పుడు మా జిల్లాలో మూడు కొత్త మండలాలు ఏర్పాటు కావడం పట్ల ప్రజలందరూ బయటికొచ్చి సంబురాలు చేసుకుంటున్నారు. ఇలాంటి మంచి నిర్ణయాలతో ముందుకెళ్లే మా ప్రభుత్వానికి ప్రజల మద్దతు తప్పకుండా ఉంటుందని భావిస్తున్నాం. సీయం రేవంత్ రెడ్డి , డిప్యూటి సీయం భట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు,ఆదిలాబాద్ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి, బోథ్ ఇంఛార్జి ఆడె గజేందర్ లకు మా ధన్యవాదాలు

## మా గ్రామాలు డెవలప్ అయితయి

కొత్త మండలాల ప్రకటనతో అందరికీ మంచిదే. వాళ్లకూ పని తగ్గుతది. తొందరగా పనులౌతయి.ఇక పాత మండల కేంద్రానికి దూరంగా ఉన్న మా చిన్నచిన్న గ్రామాలు మంచిగా డెవలప్ అయితయి. కొందరికి ఉపాధి కూడా దొరుకుతది.పని దొరుకుతది.ఆఫీసులన్నీ ఇక్కడికి వస్తయి . రోడ్లు పడతయి , బస్సులు పెరుగుతయి. అందరికి చాలా మంచి జరుగుతది. నాకైతే చాలా సంతోషంగా ఉంది.సీయం రేవంత్ రెడ్డి , డిప్యూటి సీయం భట్టి విక్రమార్క, ఇంచార్జి మంత్రి సీతక్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఆదిలాబాద్ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి లకు మా ధన్యవాదాలు.
గ్రామస్తుడు

## మా భూములకు డిమాండ్ పెరుగుతుంది

మేమందరం చాలా సంతోషంగా ఉన్నం. ఇవాళ సీయం రేవంత్ రెడ్డి మాకు కొత్త మండలాన్ని ఇచ్చిండు. దీనివల్ల చాలా లాభాలున్నాయి. విద్య ,వైద్యం, రోడ్లు , నాలాలు, అన్ని సౌకర్యాలు మెరుగుపడతాయి. మండల కేంద్రంలో అనేక వసతులు ఏర్పడతాయి . కొంత మందికి పని దొరుకుతుంది. కొందరికి స్వయం ఉపాధి దొరుకుతుంది.అన్నింటికంటే మించి మా భూములకు మంచి డిమాండ్ వస్తుంది. మా కంది శ్రీనన్న కొత్త మండలం కావాలని హైదరాబాద్ లో మంత్రుల చుట్టూ తిరిగి మొత్తానికి కొత్త మండలం పట్టుకొచ్చిండు. ప్రభుత్వానికి అట్లనే మా శ్రీనన్నకు మాగ్రామస్తులందరి తరపున కృతజ్ఞతలు
గ్రామస్తుడు



## హర్షనీయం

తెలంగాణ ప్రభుత్వం ప్రజల దశాబ్దాల కల అయిన కొత్త మండలాల ప్రకటన చేసి వారికి మంచి తీపి కబురు అందించింది.ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజక వర్గంలో భోరజ్ , సాత్నాల మండలాల ఏర్పాటు వల్ల వీటి పరిధిలోకొచ్చే అనేక గ్రామాల ప్రజలు ఆనందంగా ఉన్నారు. మా గిమ్మ గ్రామం జైనథ్ మండల కేంద్రం చాలా దూరంగా ఉండేది. ఇప్పడు భోరజ్ మండలంగా ఏర్పడనుండడంతో మాకు పనులు చాలా సులభంగా వేగవంతంగా కానున్నాయి. ఇందుకు మా నాయకుడు అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి కృషి చాలా ఉంది. అనేక మార్లు మా ఇంచార్జి మంత్రి సీతక్కకు మంత్రులకు ఇదే విషయమై నివేదించారు. ఇప్పడ గెజిట్ వెలువడడంతో చాలా సంతోషంగా ఉంది.ప్రభుత్వానికి ధన్యవాదాలు మేమంతా ఎంతో రుణ పడిఉంటాం. అలాగే కంది శ్రీనివాస రెడ్డికి అభినందనలు.
- గిమ్మ సంతోష్ ,
కాంగ్రెస్ సీనియర్ నాయకులు

## ఓటు ఇయ్యలే కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చింది

సారూ..మా మండలం మాకు కావాలని మేము ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్నం. ఎన్నోసార్లు లీడర్లకు ,ఆఫీసర్లకు చెప్పకున్నం. గత ప్రభుత్వ నాయకులైతే ఇదిగో వస్తది అదిగో వస్తది అన్నరే కాని వచ్చిందీ లేదు. తెచ్చింది లేదు. గిప్పడైనా ఈ ప్రభుత్వం మా గోడు పట్టించుకోని మా గ్రామాన్నికొత్త మండలం చేసింది. మాకు చాలా ఆనందంగా ఉంది . ఈ ప్రభుత్వానిక మేము ఎంతో రుణ పడిఉంటం.అందరికి పేరుపేరునా ధన్యవాదాలు.
- గ్రామస్తుడు

## మంత్రి సీతక్క చొరవతో
# సమస్య పరిష్కారం

**ఎస్పీ డా.జి.జానకీ షర్మిల**



**నిర్మల్ మహా :** ఎంత పెద్ద సమస్య అయినా సంయమనం పాటిస్తే పరిష్కరించుకోవచ్చని, ఆవేశాలకు పోతే నష్టం తప్ప ఎలాంటి లాభం ఉండదని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించడం, రైతులు ప్రజలకు అనుకూలంగా ఆదేశాలు జారీ చేయడం హర్షనీయమని తెలిపారు. ఈ సమస్య పరిష్కరించడం లో గౌరవ మంత్రి సీతక్క చొరవ తీసుకోవటం వల్ల సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. బాధిత రైతులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు విద్రోహకారులకు అవకాశం ఇవ్వకుండా, ఎప్పుడు కూడా తమ సమస్యను సానుకూలంగా పరిష్కరించుకునేందుకే మొగ్గు చూపాలని సూచించారు. దిలావర్ పూర్ ఘటనలో పోలీసు శాఖ పూర్తి సంయమనం పాటించిందని స్పష్టం చేశారు. మంగళవారం రాత్రి తన వాహనంలోనే ఘెరావ్ చేయడంతో ఆర్డీవో రత్న కళ్యాణి అస్వస్థతకు గురయ్యారని, ఈ నేపథ్యంలోనే రోప్ పార్టీతో వెళ్లి, ఆర్డీవోను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి పంపించామని వివరించారు. ఈక్రమంలో కొంతమంది ఆర్డీవో వాహనాన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారని, వారి ప్రయత్నాన్ని నిలువరించామని చెప్పారు. మంగళవారం ఉదయం నుంచి పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరించిందని చెప్పారు. 61వ జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా సిర్గాపూర్, నర్సాపూర్, కల్లూరు తదితర చోట్ల ట్రాఫిక్ మళ్లింపులను చేపట్టామన్నారు.బుధవారం కూడా పోలీసు శాఖ శాంతియుతంగా వ్యవహరించిందన్నారు. పరిస్థితులు చేయి దాటి పోకుండా ఉండేందుకే కొంతమందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. గ్రామస్తులు పోలీసులపై రాళ్లు విసిరినప్పటికీ లాఠీచార్జి చేయకుండా... శాంతియుతంగానే సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్లామని స్పష్టం చేశారు. దిలావర్పూర్ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, రైతులు, సమీప గ్రామాలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫ్యాక్టరీ పనులను ఆపివేస్తామని ప్రకటించడం హర్షనీయమని ఎస్పీ జానకీషర్మిల పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆయా గ్రామాల ప్రజలు సంయమనం పాటించి, శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.

# స్థల వివాదం.. అంత్యక్రియలు అడ్డగింత

**నేలకొండపల్లి, నవంబర్ 27 మహా:** స్థల విషయంలో బంధువుల మధ్య వివాదం అంత్యక్రియలను అడ్డుకున్నారు. దీంతో ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పైనంపల్లిలో బుధవారం మారగాని కోటమ్మ (60) అనే వృద్ధురాలు మృతి చెందింది. కాగా మృతదేహంను ఓ స్థలంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకుని వారి బంధువులు ఘటనా స్థలంకు చేరుకున్నారు. అప్పటికే బంధువులు ఆ స్థలంలో ఉన్న రాళ్లను తొలిగించి అంత్యకియలకు నిమగ్నమయ్యారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. అంత్యక్రియలను అడ్డుకున్నారు. స్థలం మాదంటే... మాదని రెండు వర్గాలు వారు పటుబట్టారు. చివరకు పోలీసేసేషన్ కు ఇరువ వర్గాలు చేరుకుని




హల్చల్ చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని ఇరు వర్గాలతో చర్చించి స్థల వివాదం తరువాత చూసు కోవచ్చు, ఆ ప్రాంతంలో దేవాలయం ఉన్నందున్న అంత్యక్రియలు చేయవద్దని సూచించారు. పోలీసుల సూచనలతో అంత్యక్రియలను సాయంత్రం శ్మశాన వాటికలో చేయించారు.

# రాష్ట్ర మహాసభను విజయవంతం చేయండి

**గుండాల, నవంబర్ 27, మహా:** డిసెంబర్ 22, 23 తేదీలలో ములుగులో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య పిలుపునిచ్చారు. గుండాల మండల కేంద్రంలో మండల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో తీర్చ చట్టాన్ని అతిక్రమిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పేరుతో కమిటీలను గిరిజనేతులతో వేశారని, వారిని వెంటనే తొలగించి గిరిజనులతో కమిటీ వేసి గిరిజనులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా ప్లాట్లు చేస్తూ అమ్ముతూ గిరిజనేతరులు పీత చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారన్నారు. ములుగులో జరిగే రాష్ట్ర మహాసభలకు



గిరిజనులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శ గుంపిడి వెంకటేశ్వర్లు, కార్యదర్శి వట్టం కన్నయ్య, పూణే బాలకృష్ణ, రాష్ట్ర నాయకులు చింత వెంకటేశ్వర్లు, వీరభద్రం, పుణ్యం శ్రీను, ఎర్రయ్య, లక్ష్మయ్య, గోవింద నరసింహారావు, కన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# డిసెంబర్ 1 నాటికి డాటా ఎంట్రీ నమోదు పూర్తి చేయాలి

**కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ మహా :** సమగ్ర కులగణన ఇంటింటి కుటుంబ సర్వే సామాజిక, ఆర్థిక , పరిస్థితుల విశ్లేషణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వే వివరాలను డిసెంబర్ 1 నాటికి ఆన్లైన్ లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం నేరడిగొండ లోని ఎంపిడిఓ, తహసీల్దార్ కార్యాలయాలలో కొనసాగుతున్న ఆన్లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు ఆన్లైన్లో వివరాలు నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించి, వారికి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఇంటింటి సర్వే వివరాలను ఒక్కో కుటుంబం వారీగా జాగ్రత్తగా ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని, వివరాల నమోదులో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే అధికారుల దృష్టికి తేవాలని, సకాలంలో ఆన్లైన్ నమోదు ప్రక్రియ పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ కలిమ్, ఎంపిడిఒ, ఆపరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

# పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారుల సమావేశం

**మణుగూరు, నవంబరు 26, మహా:** పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారుల సమావేశాన్ని బుధవారం స్నేహ గార్డెన్ లో పీఎం విశ్వకర్మ యోజన జిల్లా కోఆర్డినేటర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ , ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పీఎం విశ్వకర్మ అన్ని వర్గాలకు న్యాయం చేయుట కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్కీం అని, ప్రతి ఒక్క చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాలకు బీజేపీ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 11 సంవత్సరాల కాలంలో దేశాన్ని అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పోడియం బాలరాజు, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పున్నాం భిక్షపతి, జంపన సీతారామ రాజు, మీసాల దుర్గారావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు, లింగంపల్లి రమేష్ ,జటంగి కృష్ణ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, చెన్నారావు, సువర్ణ కంటి మోహన్రావు గౌడ్ కూరపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.